RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక


Website: prajabalam.in



28 జూన్ 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:25

## ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని పరుగులు పెట్టించారు

## మాజీ ప్రధానికి సీఎం రేవంత్ ఘన నివాళి



మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారన్నారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించదన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రను జరిగిన ప్లాన్

## పంజాబ్ పోలీసులు భగ్నం చేసిన పంజాబ్ పోలీసులు

చండీగఢ్ జూన్ 27 : పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రను జరిగిన ప్లాన్‌ను పంజాబ్ పోలీసులు శుక్రవారంనాడు భగ్నం చేశారు. టెర్రర్ మాడ్యూల్ ఆటకట్టించారు.

ఉగ్ర కుట్రకు పన్నాగం పన్నిన ఒక మైనర్‌తో సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిని బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ కు చెందిన వారిగా గుర్తించారు. భారీ ఉగ్రకుట్రను భగ్నం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగామని డీజీపీ గౌరవ్ యాదవ్ తెలిపారు. అమృత్‌సర్‌లో లక్షిత హత్యలు, పోలీసు స్టేషన్లపై దాడులకు ఈ టెర్రర్ మాడ్యూల్ ప్లాన్ చేసినట్టు చెప్పారు.'ఇంటెలిజెన్స్ సమాచారంతో రాష్ట్ర ప్రత్యేక ఆపరేషన్ సెల్ ఈ ఆపరేషన్ నిర్వహించింది. పాక్ ఐఎస్ఐ సహకారం కలిగిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ టెర్రర్ మాడ్యూల్‌ను విజయవంతంగా పట్టుకున్నాం. యూకేకు చెందిన నిషాన్ సింగ్, పాకిస్థాన్‌కు చెందిన టెర్రరిస్ట్ హర్విందర్ రిండాలు దీనిని ఆపరేట్ చేస్తున్నారు. బీకేఐతో అసోసియేషన్ కలిగిన ఒక జువనైల్, మరో ఇద్దరిని అరెస్టు చేశాం' అని డీజీపీ తెలిపారు.ఈ ఆపరేషన్‌లో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఒక పిస్తోలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని డీజీపీ చెప్పారు. పట్టుబడిన ఇద్దరిని అమృత్‌సల్ రూరల్‌కు చెందిన సెహజ్‌పాల్ సింగ్, విక్రమ్‌జిత్ సింగ్‌గా గుర్తించామని, మరో జువెనైల్ కూడా ఉన్నాడని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మొహాలి పోలిస్ స్టేషన్‌ను ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. రాష్ట్రంలో టెర్రర్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసి, సంస్థాగత నేరాలను నిర్మూలించడం ద్వారా శాంతి, సామరస్య స్థాపనకు పంజాబ్ పోలీసులు కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు.దీనికి ముందు ఏప్రిల్‌లో పంజాబ్ పోలీసులు ఐఎస్ఐ సహకారం ఉన్న ఖలిస్థాన్ టెర్రర్ మాడ్యూల్‌కు చెందిన 13 మందిని అరెస్టు చేశారు. రెండు రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్‌లు, రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఐఈడీలు, ఆర్‌డీఎక్స్, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## ఈ నెల జూన్ 30 న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా

### -100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ

హైదరాబాద్, జూన్ 27 : ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 30 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.12,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు టి. రఘుపతి, ఎ= (గ్రాఫ్ట.చీశీ .82476 56356) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.



గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి: అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ వారు నిర్వహించిన జగన్నాథ్ రథయాత్రలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొనడం జరిగింది

## నేటి నుండి నగర వాసులకు అందుబాటు లోకి

## రానున్న పీజేఆర్ ఫ్లై ఓవర్

### ఔటర్ రింగ్ రోడ్డు నుండి జనార్ధన్ రెడ్డి( శిల్పా లే ఔట్ రెండో ఫేస్) ఫ్లైఓవర్

### ముఖ్యమంత్రి చేతుల మీదిగా రేపు ప్రారంభం

### -ఇక ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు



హైదరాబాద్, జూన్ 27:లి ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్ వరకు చేపట్టిన పి జె ఆర్ ఫ్లై ఓవర్ నేడు శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే, హైదరాబాద్ ప్రజలకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఔటర్ రింగ్ రోడ్ నుండి కొండాపూర్ వరకు అత్యాధునిక మల్టీ-లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయిన నేపథ్యంలో జూన్ 28న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే, గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది మరియు ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది.

ప్రాజెక్ట్ వివరాలు: ఈ ఫ్లైఓవర్‌ను వ్యూహాత్మక రహదారి అభివృద్ధి కార్యక్రమం కింద రూ. 182.72 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఇది 1.2 కి.మీ పొడవు మరియు 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్‌లతో ఉంటుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది ఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన మూడవ-స్థాయి నిర్మాణం. క్రింద గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్ ఉంది, దాని పైన శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉంది మరియు ఇప్పుడు దాని పైన ఫేజ్ 2 ఫ్లైఓవర్ నిర్మించబడింది.

ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు పరిష్కారమవుతాయి ఈ ఫ్లైఓవర్ గచ్చిబౌలి జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను చాలా వరకు తగ్గిస్తుంది. మెరుగైన కనెక్టివిటీ: ORR నుండి కొండాపూర్ మరియు హఫీజ్‌పేట్ మార్గాలకు వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. ఇది హైటెక్ సిటీ మరియు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంతో పాటు, మీరు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా చేరవలసిన గమ్యస్థానాలను వేగంగా చేరుకోవచ్చు .కొండాపూర్ ప్రాంతం నుండి, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుండి కొండాపూర్ ప్రాంతాలకు గచ్చిబౌలి వద్ద ఎటువంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా నేరుగా చేరుకోవచ్చు.ఈ ఫ్లైఓవర్ ప్రారంభం హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన అడుగు అవుతుంది. హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ూ=ఖూ పెద్ద పునాది వేసిన నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ ద్వారా 23వ ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ూ=ఖూ ద్వారా ఫ్లైఓవర్లు చేపట్టినా, నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిర్ణీత సమయంలో నేరుగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ూ=ఖూ ద్వారా చేపట్టిన మొత్తం 42 పనులలో 37 పనులు ఈ ఫ్లైఓవర్‌తో పూర్తయ్యాయి. ఫలక్‌నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు శాస్త్రిపురం ూదీ పనుల రైల్వే భాగాన్ని రెండు మూడు నెలల్లో పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ లక్ష్యంగా పెట్టుకుని రైల్వే అధికారులను కోరారు. జూలై చివరి నాటికి ఫలక్‌నుమా ూదీ పనులను, ఆగస్టు చివరి నాటికి శాస్త్రిపురం ూదీ పనులను పూర్తి చేయాలని కమిషనర్ వారికి లక్ష్యంగా నిర్దేశించారు. ఈ రెండు ూదీ లు పూర్తయితే, 39 ూ=ఖూ పనులు పూర్తవుతాయి. వాహనదారులు ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రయాణించవచ్చు.

ఎ సిటీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నేపథ్యంలో రాష్ట్రానికి నేతృత్వం వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ గుర్తింపుకు తీసుకురావడానికి మౌలిక సదుపాయాలకు పెద్ద పునాది వేశారు.

## విద్యా ప్రమాణాలు

## మెరుగైన వసతులే ప్రామాణికం


### ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం యోచన

### గత విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక పరిశీలన

### పరిగణనలోకి సుప్రీంకోర్టు తీర్పులు

### ఆయా అంశాల అధ్యయనానికి కమిటీ నియామకం....

### నిర్దేశిత సమయంలోనే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం




హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు.. ఇతర వసతులు... ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళికబద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు.. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో... ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# ప్రజాబలం

## 28 జూన్ 2025 శనివారం

## కార్పొరేట్ విషవలయంలో విద్య, వైద్యం

కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల విద్య –వైద్య సంస్థలను నిర్వహిస్తున్నాయి. వాటి నిర్వహణకు సరిపడా నిధులు మాత్రం కేటాయించడం లేదు. అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తూన్నాయి. భారతదేశంలో పథకాలకు కొదువ లేదు, పైసలకు కొరత లేదు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మారుస్తున్నారు. ప్రధాన మంత్రులు, ముఖ్య మంత్రులు మారుతున్నారు. కాని ప్రజల జీవితాలు మాత్రం మారడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ సగటు భారతీయుని ప్రాథమిక హక్కులైన కూడు–, గూడు–, గుడ్డతోపాటు విద్య–, వైద్యం–, ఆరోగ్యం సమకూర్చడంలో కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశ పూరిత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తున్నాయి. సమగ్ర విద్య వైద్య– ఆరోగ్య విధానాన్ని రూపొందించడంలోను, అమలు చేయడంలోను పూర్తిగా విఫలం చెందాయి. పూర్తి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఓట్లు దండుకోవడంలో, సీట్లు దక్కించుకోవడంలో కనబరిచిన శ్రద్ధాసక్తులలో పది శాతం కలిగి వున్నా 'అక్షర భారత్ ఆరోగ్య భారత్' నిర్మాణం జరిగి ఉండేది. దీని పర్యవసానమే విద్య –వైద్య రంగాలలో ప్రైవేటీకరణ,– కార్పొరేటీకరణ ప్రబలంగా పెరిగి పోయింది. విద్య వైద్య రంగంలో కార్పొరేట్ విషపోకడలు మొత్తం మానవాళి మనుగడకే ప్రమాదకరంగా పరిణమించాయి. సమస్యల సాలెగూళ్ళలో చిక్కి ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ప్రజాదరణ కోల్పోతున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెపుతున్న ప్రభుత్వాలు విద్య– వైద్య సంస్థల్లో నేటికీ కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదు. కమిటీలు, కమిషన్లు వేస్తూ కడుపు నింపని సంక్షేమ పథకాలతో కాలయాపన చేస్తూ మీనమేషాలు లెక్కపెడుతున్నాయి. చిత్తశుద్ధి లోపించిన ప్రభుత్వాల పనితీరు ప్రజల పాలిటి శాపంగా మారింది. లక్షలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు పోషక ఆహార లోపం, రక్తహీనత, కంటి, దంత, మూత్ర సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. సమాజ మనుగడకు విద్య, –వైద్యం,– ఆరోగ్యం అతి ప్రధానమైనవి. ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడం ప్రజాస్వామిక ప్రభుత్వాల ప్రధాన లక్షణం. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గొప్పలు చెప్పుకుంటున్న భారత పాలక వర్గాలు ఆచరణలో దానికి భిన్నమైన వైఖరిని కలిగి వున్నాయి. భారత దేశంలో భూస్వాములు,– పెట్టుబడిదారులు ప్రైవేట్– కార్పొరేట్ శక్తులుగా ఎదిగి పాలక వర్గాలుగా అవతరించాయి. కేంద్ర–, రాష్ట్ర ప్రభుత్వాలు పాలక వర్గ ప్రయోజనాలే ప్రథమ కర్తవ్యంగా అంతర్గత ఎజెండాను అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ అనుమతితోనే విద్య– వైద్య రంగాల్లో కార్పొరేటీకరణ విష ఫలాలనందించే వటవృక్షంగా పెరిగిపోయింది. కార్పొరేట్ యాజమాన్యాలు ప్రభుత్వ పాలక వర్గంలో కీలక భాగమై కూర్చున్నాయి. విధానాల రూపకల్పనలో, అమలులో చక్రం తిప్పుతున్నాయి. ఈ వర్గాలే సేవా రంగాలైన విద్య– వైద్య రంగాలను అత్యంత లాభసాటి వ్యాపారంగా మార్చాయి. ఈ వర్గాలే ప్రజలను కార్పొరేట్ రాజకీయాల వైపు మళ్లిస్తూ ఎన్నికల ప్రక్రియను, ప్రభుత్వాలను శాసిస్తున్నాయి. కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను, డాక్టర్లను కీలుబొమ్మల్లాగా మార్చుకున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ విద్య– వైద్య సంస్థలమధ్య నెలకొన్న తీవ్రమైన అనారోగ్యకరమైన పోటీ కారణంగా స్వార్థం, అవినీతి అక్రమాలతో కూడిన తప్పుడు విధానాలకు పూనుకుంటున్నాయి. పారిశుధ్యం, తాగునీరు, మూత్ర శాలలు, భోజన శాలలు, వంట శాలలు, పక్కా భవనాలు, ప్రహారి నిర్మాణాలు, మురుగు కాల్వలు, ఈగలు, దోమలు, శిధిలావస్థలో వున్న భవనాలు, విద్యుత్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఫర్నీచర్, వైద్య పరికరాలు, మందులు తదితర మౌలిక వసతులు, సదుపాయాలు లేక ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ఆదరణ కోల్పోతున్నాయి. వీటికి తోడు అరకొర నిధుల కేటాయింపు, సిబ్బంది కొరత, పర్యవేక్షణ లోపం, అవినీతి, నిర్లక్ష్యం తదితర ప్రధాన సమస్యలు ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలను నిత్యం పట్టిపీడిస్తున్నాయి. సమస్యల వలయంలో చిక్కిన ప్రభుత్వ విద్య– వైద్య సంస్థలు ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కోల్పోయాయి. ఒకప్పుడు విదేశీయులు, దోపిడీ దొంగల బీభత్సంతో ప్రజలు అభద్రత భావంతో బతికేవారు. నేడు విద్య వైద్యం అందక జీవితంపై భయంతో, బెంగతో, అభద్రతా భావంతో జీవనం సాగిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏండ్లుగా పాలక వర్గాల మోసపూరిత, కుట్ర బుద్ధితో విద్య–, వైద్య–, ఆరోగ్య, ఉపాధి అవకాశాలు సామాన్య ప్రజలకు అందకుండా పోయాయి. వలసలు, అప్పులు, ఆకలి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఆకలి చావులైనా, ఆత్మహత్యలైనా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలి. నేడు దేశంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలు, కుల వృత్తిదారుల ఆత్మహత్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల మూలంగానే ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థపూరిత అనాలోచిత నిర్ణయాలు–, నిర్లక్ష్యాల మూలాలే నేటి ఆత్మహత్యలకు కారణాలు. ప్రజాద్రోహులు, పెట్టుబడిదారులు, కార్పొరేట్‌శక్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మమేకమవుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం. ప్రజలకు ఉపకరించే ప్రభుత్వ పథకాలను, లక్ష్యాలను నిర్వీర్యం చేస్తూ తమ వర్గ ప్రయోజనాలు కాపాడుకునే ప్రయత్నంలో భాగమే ఈ శక్తుల కలయిక. భారతదేశ ప్రజలు విజయానికి, విజయం తాలూకు ఫలాలను ఆస్వాదించడానికి మధ్య ఉన్న సంధికాలంలో ఉన్నారు. ప్రజల నోటి కాడి ముద్దను దళారులు గుంజుకునేందుకు ప్రభుత్వ విధానాలే దోహదం చేస్తున్నాయి. ప్రజాద్రోహులు, –రాజకీయ దళారులు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తున్నారు. విద్య–, వైద్యం–, ఉపాధి మొదలైన మౌలిక రంగాలలో విధానాలు రూపొందించడం,– అమలుపర్చడంలో ప్రజలు మరింత చైతన్యవంతమైన పోరాట స్ఫూర్తిని కలిగియుండాలి. విద్య వైద్య రంగాలలో కార్పొరేటీకరణ మానవజాతి మనుగడకే సమస్యగా తయారై ప్రజాజీవనానికి పెను సవాలుగా మారింది. ప్రజలందరికీ సమానమైన, నాణ్యమైన విద్య వైద్యం అందాలంటే వీటిని జాతీయాకరణ చేయడమే ఏకైక పరిష్కారం. విద్య– వైద్యం జాతీయాకరణ జరిగేంతవరకు, దోపిడీ, పీడన ఆగేంతవరకు అలుపెరగని పోరాటం చేయడమే ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం.

## నిపుణులు నివేదిక ఇచ్చినా సిఎం రేవంత్ రెడ్డి మొద్దునిద్ర వీడట్లేదు: కెటిఆర్




హైదరాబాద్ జూన్ 27 మంజీరా బ్యారేజీ విషయం లో నిపుణులు నివేదిక ఇచ్చినా సిఎం రేవంత్ రెడ్డి మొద్దునిద్ర వీడట్లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. మంజీరా ఆఫ్రాన్ కొట్టుకు పోయిందని, స్పిల్ వే దెబ్బతిందని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు చేతకాని తనంతో మంజీరా బ్యారేజీ ప్రమాదంలో పడిందని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..మార్చి 22 న నిపుణులు మంజీరా బ్యారేజీని సందర్శించారని, మంజీరా దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని తెలియజేశారు. పిల్లర్లు, ఆఫ్రాన్, స్పిల్ వే పై నిపుణుల బృందం నివేదిక ఇచ్చిందని, మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలను వెంటనే రిపేర్ చేయించాలని చెప్పారు. మంజీరాపై కాంగ్రెస్, బిజెపి నేతలు స్పందించకపోవడం దారుణమని కెటిఆర్ పేర్కొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మల్లికార్జున ఖర్గే వార్నింగ్.





హైదరాబాద్ బహిరంగంగా మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పట్ల కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేసిన క్రమంలో, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో దాదాపు గంట సేపు భేటీ అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మంత్రి పొంగులేటి తీరు నచ్చక తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసి కొందరు ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే గతంలో బాంబులు పేలతాయని ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలపై బహిరంగంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి పొంగులేటి బహిరంగంగా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని, ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యలు చేయొద్దని పొంగులేటిని హెచ్చరించిన మల్లికార్జున్ ఖర్గే. రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సమన్వయంగా ఉండాలని పొంగులేటికి సూచించిన మల్లికార్జున్ ఖర్గే.

## కొత్త అడవి కొట్టొద్దు.. పాత అడవిని వదిలిపెట్టదు మంత్రి సీతక్క

ములుగు మంత్రి సీతక్క ఏటూరు నాగారంలో మీడియాతో మాట్లాడారు. మావోయిస్టుల లేఖపై స్పందించారు. సీతక్కమాట్లాడుతూ అ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదు.

అయితే లేఖలో లేని అంశాలపై ఒక రాజకీయ పార్టీ పత్రికలు, మీడియా సంస్థలు సొంత వ్యాఖ్యానాలు చేస్తున్నాయి. మహిళ అని చూడకుండా అసభ్య పదజాలాన్ని వాడుతూ తమ రాజకీయ కక్షను తీర్చుకుంటున్నాయి. మహిళపై అసభ్య పదజాలాన్ని వినియోగించడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు.

ఒక మహిళను పట్టుకుని సిగ్గులేదా అని రాయడం ఏం జర్నలిజం. నేను ఎన్నడూ ప్రజలకు దూరంగా లేను.. వారంలో రెండు మూడు రోజులు ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను. నన్ను ఎన్నికల్లో ఓడించాలని ఎన్నో శక్తులు పని చేశాయి. అవే శక్తులు ఇప్పుడు నన్ను టార్గెట్ చేస్తున్నాయి. ఒక కోయ మహిళకు జనరల్ పోర్ట్ ఫోలియో దక్కడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది. 75 సంవత్సరాల్లో మొట్టమొదటిసారిగా ఒక కోయ మహిళకు జనరల్ పదవి వస్తే సహించలేకపోతున్నారు. నా వ్యక్తి గత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారు . జీవో 49 తో అటవి బిడ్డలు నష్టపోతారని ఆ జీవోను వ్యతిరేకించానని వెల్లడించారు.

మా జీవితాలకు గొడ్డలి పెట్టు లాంటి జీవోను రద్దు చేయాలని కోరాను. గిరిజన సంక్షేమ మంత్రి కాకున్నా..పార్టీలకు అతీతంగా ఎస్టీ ఎమ్మెల్యేలందరితో సమావేశమై జీవో 49 ను రద్దు చేయాలని తీర్మాణించాము. ఏ హోదాలో, ఏ స్థాయిలో ఉన్నా నేను ఆదివాసి అడవి బిడ్డనే. వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నా జీవితం అంకితమని అన్నారు.

ఆదివాసీలు, అణగారిన వర్గాల కోసం విపక్షంలో ఉన్నప్పుడు పోరాటాలు చేశాను. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసులకు మేలు చేసేలా అధికారాన్ని వినియోగిస్తున్నాను. అడవి బిడ్డల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటున్నాము. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం ఘటనలు మా దృష్టి రాగానే అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ గారితో, ప్రిన్స్ పల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ – పీసీసీఎఫ్ సువర్ణ తో స్వయంగా మాట్లాడానని అన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు జరగకుండా చర్యలు చేపడుతామని వారు హమీ ఇచ్చారు. ప్రతిపక్షంలోనైన అధికార పక్షంలోనైనా నాదొకటే నినాదం.

కొత్త అడవి కొట్టొద్దు.. పాత అడవిని వదిలిపెట్టదు అన్నదే నా విధానం. అప్పుడైనా ఇప్పుడైనా అదే నా పోరాటం. నా నియోజకర్గంలో కొంతమంది అడవి అధికారులు ఆదివాసి గుడిసెల మీద దాడి చేశారు. ఘటన నా దృష్టికి రాగానే అధికారులకు ఫోన్ చేసి వెనక్కు పంపించి వేశాను. సొంత నిర్ణయాలతో అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకుంటాము . ప్రజలకు న్యాయం చేస్తున్నాం... ఎక్కడ కూడా మా బాధ్యతలను విస్మరించలేదు. ఆదివాసులు, అట్టడుగు వర్గాలు, కష్టాల్లో ఉన్న ప్రజల కోసం నిలబడతాం. బీఆర్ఎస్ హయాంలో ఆదివాసులపై దాడులు చేశారు..ఇప్పుడు లేని ప్రేమ ఒలక బోస్తున్నారు. చంటి పిల్లల తల్లులను జైల్లో పెట్టారు.. చెట్లకు కట్టేసి కొట్టారు...ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పోడు సమస్యలను పరిష్కరించలేదు. మీ హయంలో అడవిబిడ్డలకు ఇండ్లు ఇస్తే సమస్యలే ఉత్పన్నం కాకపోవు. ఒక ఆదివాసి బిడ్డను టార్గెట్ చేశామని సంబరపడుతున్నారు. మావోయిస్టుల లేఖను అడ్డం పెట్టుకొని నన్ను అవమానిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. నన్ను ఓడించేందుకు వంద కోట్లు ఖర్చు చేశారు..

అయినా ములుగు ప్రజలు నాకు రికార్డు మెజార్టీ ఇచ్చారని అన్నారు.

ప్రజలిచ్చిన మంత్రి పదవితో ఏజెన్సీ ప్రజలు, పేదలను అభివృద్ధి పరుస్తున్నాం. దేశంలో, రాష్ట్రంలో ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాంగంలో అనేక హక్కులు అధికారాలు పొందుపరచడంలో నెహ్రూ గారు అంబేద్కర్ ఎంతో కృషి చేసారు. వారి వల్లే మాకు హక్కులు దక్కాయి..వాటిని పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటానని అన్నారు.

# నీతి ఆయోగ్ డెల్టా ర్యాంకింగ్ విడుదల

### జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు బ్లాక్ దేశవ్యాప్తంగా 5వ స్థానం

### –జోన్–3లో 2వ స్థానం సాధించిందిగా ఘనత



నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (ూదీూ) 2024– 25 (జనవరి మార్చి 2025) ు 4 డెల్టా ర్యాంకింగ్ లో గట్టు బ్లాక్ దేశవ్యాప్తంగా 500 బ్లాక్‌లలో 5వ స్థానం, జోన్ 3లో 2వ స్థానం (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు కలిపిన జోన్) సాధించిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలియజేశారు. ఈ ప్రగతికి గుర్తింపుగా, త్వరలో నితి ఆయోగ్ తరఫున గట్టు బ్లాక్‌కు ఒక కోటి రూపాయల పురస్కారం అందజేయ బడుతుందని తెలిపారు. ఈ ర్యాంకింగ్ నీతి ఆయోగ్ నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 500 ఆస్పిరేషనల్ బ్లాక్‌లు పాల్గొన్న సందర్భంలో ప్రకటించబడింది. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ప్రధాన కార్యాలయంలో ప్రారంభమైన 'వాల్ ఆఫ్ ఫేమ్' లో టాప్ ర్యాంక్ సాధించిన బ్లాక్‌ల విజయ గాథలు ప్రదర్శించబడతాయి. ఇది ఆస్పిరేషనల్ బ్లాక్స్ మరియు డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్‌లు దేశాన్ని వికసిత భారత్ 2047 లక్ష్యం వైపు నడిపించేందుకు ఎలా పని చేస్తున్నాయో చూపిస్తుంది. ఈ ర్యాంకింగ్‌ను 5 ప్రధాన అంశాలకుగాను ఉన్న 39 కీలక పనితీరు సూచికలు ( ఖూ×ం ) ఆధారంగా నిర్ణయించబడింది: 1. ఆరోగ్యం మరియు పోషణ, 2 విద్య, 3. వ్యవసాయం మరియు అనుబంధ సేవలు, 4. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, 5.సామాజిక అభివృద్ధి2024 అక్టోబర్ డిసెంబరు త్రైమాసికం నుండి 2025 జనవరి మార్చి త్రైమాసికం మధ్యలో ఘట్టు బ్లాక్ యొక్క కంపోజిట్ స్కోర్ 61.24 నుండి 69.43కు పెరిగి, 8.19% అభివృద్ధిని నమోదు చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, ×ూూ గట్టు మండలం అధికారులు, విభాగాధిపతులు, ఫ్రంట్ లైన్ వర్కర్లను అభినందిస్తూ "ఇది అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధ్యమైందని, 100% ఖూ× లక్ష్య సాధనకు అందరూ అంకితభావంతో పని చేస్తున్నారని," కొనియాడారు.

### ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప చర్యలు ఉండవు..

### కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయి : బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

హైదరాబాద్, జూన్ 27 : దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు.

# బీమా చైతన్యం...భవితకు ఆత్మవిశ్వాసం

ప్రతి సంవత్సరం జూన్ 28న నేషనల్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డేను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా బీమా రంగంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ ప్రత్యేక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో బీమా యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పడం, భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం బీమా అవసరాన్ని తెలియ జేయడం. అనిశ్చితతలతో నిండిన ఆధునిక జీవన విధానంలో బీమా ఒక ఆర్థిక సాధనంగా కాకుండా, కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచంగా, మనసుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా మారింది. బీమా అనేది భవిష్యత్తులో సంభవించే నష్టాలను, ప్రమాదాలను ఎదుర్కొనడానికి ఆర్థిక భద్రతను కల్పించే విధానము. బీమా పాలసీ తీసుకున్న వ్యక్తి నిర్దిష్టమైన మొత్తం ప్రీమియంగా చెల్లిస్తే, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం బీమా సంస్థ ఆర్థిక పరిహారం అందిస్తుంది. ఇది వ్యక్తిగత స్థాయిలోనే కాదు, కుటుంబం, వ్యవసాయం, వాహనం, ఆస్తి వంటి అనేక రంగాల్లో రక్షణ కల్పిస్తుంది. ఒకవేళ ఆర్థిక నష్టం జరిగినా, అది వ్యక్తి జీవన ప్రమాణాన్ని పూర్తిగా కూల్చి వేయకుండా అడ్డుకుంటుంది. బీమాపై సరైన అవగాహన లేని ప్రజల శాతం భారత దేశంలో ఇంకా అధికంగానే ఉంది. కొందరికి ఇది అవసరం లేదనిపిస్తుంది, మరికొందరికి ఖర్చు లాగా అనిపిస్తుంది. కొంతమంది బీమా పాలసీ తీసుకున్నా, దాని ప్రయోజనాలు ఎలా పొందాలో తెలియదు. ఈ నేపథ్యంలో బీమా అవగాహన దినోత్సవం అత్యంత ప్రాధాన్యంతో కూడుకున్నదిగా నిలుస్తోంది. ఈ రోజును పురస్కరించుకుని ప్రజలకు బీమా రకాలు, వాటి ప్రయోజనాలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలో, ఎలా నష్టపరిహారం పొందాలో వంటి అంశాలపై వివరంగా తెలియ జేయడం జరుగుతుంది. మన జీవితాల్లో అనేక అప్రమత్తతలు ఉండవలసిన అవసరం ఉంది. అనారోగ్యం, ప్రమాదం, పంట నష్టం, వాహన ప్రమాదం, ప్రకృతి విపత్తులు వంటి అనేక సంఘటనలు మనకు ఎదురవుతుంటాయి. ఇవి వచ్చినప్పుడు పెద్ద మొత్తంలో ఆర్థిక భారం ఎదురవుతుంది. అలాంటి సమయంలో బీమా ఉండటం వల్ల ఆ భారాన్ని స్వల్పంగా చేయవచ్చు. ఉదాహరణకు, ఓ చిన్న ఆరోగ్య సమస్యకు ఆసుపత్రి ఖర్చు లక్షల్లో చేరుతున్న తరుణంలో ఆరోగ్య బీమా ఉండటం ఎంతో ఉపశమనంగా మారుతుంది. అలాగే, కుటుంబ పోషకుడు అకస్మాత్తుగా మృతి చెందితే జీవిత బీమా వల్ల కుటుంబానికి ఆర్థికంగా కుంగిపోకుండా ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. బీమా సేవల పరిధి రోజు రోజుకూ విస్తరిస్తున్నప్పటికీ, అందుబాటులో ఉన్న అన్ని రకాల బీమాలను ప్రజలు తెలుసుకోవడం ముఖ్యం. జీవిత బీమా, ఆరోగ్య బీమా, వాహన బీమా, గృహ బీమా, ప్రయాణ బీమా, పంట బీమా వంటి అనేక బీమా రకాలున్నాయి. ప్రతి ఒక్కటి ప్రత్యేక అవసరాలను తీర్చేందుకు రూపొందించ బడ్డది. ప్రతి వ్యక్తి తన అవసరాన్ని బట్టి సరైన పాలసీ ఎంచుకోవాలి. ఇది కేవలం బీమా సంస్థల పక్కనుండి వెళ్లిపోవడం కాదుబీ భవిష్యత్తు కోసం ముందస్తుగా వేసే భద్రతా అడుగు. బీమా రంగం భారత దేశంలో రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగి ఉంది. 1818లో ప్రారంభమైన ఈ రంగం 1956లో జీవ సంస్థలన్నింటినీ ఏకీకృతంగా "భారత జీవిత బీమా సంస్థ"గా కలపడం ద్వారా పునర్ వ్యవస్థీకృతమైంది. 1999లో బీమా నియంత్రణ అభివృద్ధి సంస్థ ఏర్పడి, ప్రైవేటు సంస్థలకు అవకాశం కల్పించడంతో బీమా మరింత విస్తృతమైంది. ప్రస్తుతం భారత జీవ బీమా సంస్థ, హెచ్.డి.ఎఫ్.సీ జీవ బీమా, ఎస్.బి.ఐ జీవ బీమా, ఐ.సి.ఐ.సి.ఐ ప్రమాద బీమా, న్యూ ఇండియా అష్యూరెన్స్ వంటి సంస్థలు ప్రజలకు విశ్వసనీయంగా సేవలందిస్తున్నాయి. ప్రభుత్వం కూడా సామాన్యులకు బీమా అందుబాటులో ఉండేలా అనేక ప్రజా పథకాలను అమలు చేస్తోంది. అందులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ప్రజలకు తక్కువ ఖర్చుతో గరిష్ట ప్రయోజనం అందించేలా రూపొందించ బడ్డాయి. ఇవి ప్రత్యేకించి నిరుపేదలకు, అసంఘటిత రంగాల్లో పనిచేసే వారికి, గ్రామీణ జనాభాకు అండగా నిలుస్తున్నాయి. ఇన్నాళ్లూ సంప్రదాయ పద్ధతుల్లో కొనుగోలు చేసిన బీమా ఇప్పుడు తంత్ర జ్ఞాన ఆధారిత రూపాన్ని సంతరించుకుంది. ఆధార్ ఆధారిత ధృవీకరణతో, చేతి ఫోనులో నుంచే పాలసీలు కొనుగోలు చేయడం, నష్టపరిహారం పొందడం సులభమైంది. పాలసీ బజార్, డిజిట్, ఆకో వంటి మాధ్యమాల ద్వారా బీమా తీసుకోవడం ఎంతో వేగవంతమైన ప్రక్రియగా మారింది. ఇవి కొత్త తరానికి వినూత్నమైన అవకాశం. బీమా ఉండటం ఎంత ముఖ్యమో, దానిని సక్రమంగా ఉపయోగించు కోవడమూ అంతే ముఖ్యం. పాలసీ నిబంధనలు పూర్తిగా చదవడం, అవసరమైన ఆధారాలు సమకూర్చు కోవడం, ప్రమాదం జరిగిన వెంటనే సంస్థకు సమాచారం ఇవ్వడం వంటి అంశాలు ప్రతీ పాలసీ దారుడికి తెలియాలి. అప్పుడే నష్ట పరిహారం పొందే ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిగా ప్రయోజనం పొందవచ్చు. ఈ నేషనల్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డే మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది %-% బీమా ఉండటం అనేది శుభ సూచకం. అది భయానికి కాదు, భరోసాకు సంకేతం. అది వ్యయానికి కాదు, సంక్షేమానికి సూచిక. మన జీవితంలో ఒక్క అవకాశం తప్పితే జీవితం మారిపోతుంది. అలాంటి సంధిలో బీమా మన కుటుంబానికి నమ్మకమైన నీడలాంటిది. ఈరోజు మనకు ఆదర్శనంగా ఉండాలి. మన కుటుంబం భవిష్యత్తు కోసం, మన పిల్లల భద్రత కోసం, అనుకోని సంఘటనల్లో ఆర్థిక పరంగా వెనుక పడకుండా ఉండేందుకు బీమా తీసుకోవడం మంచి నిర్ణయం. ప్రతి ఒక్కరూ కనీసం ఒక జీవ బీమా లేదా ఆరోగ్య బీమా పాలసీతో తమ భవిష్యత్తును భద్ర పర్చుకోవాలి. అదే నిజమైన తెలివైన నిర్ణయం. బీమా లేదు అంటే భద్రతా లేదు. బీమా ఉన్న చోటే భరోసా ఉంటుంది. కనుక ఈరోజే బీమా గురించి తెలుసుకోండి. మీ అవసరానికి తగిన పాలసీ ఎంచుకోండి. మీ జీవితాన్ని, మీ కుటుంబాన్ని సురక్షితంగా, సంతోషంగా గడపండి.

# 2027 నాటికి పునర్విభజన జరిగేనా?

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో నియోజకవర్గాల పునర్విభజన ఒక ముఖ్యమైన వ్యవస్థాపక ప్రక్రియ. ఇది జనాభా ప్రాతిపదికన ప్రజలకు సముచితమైన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు అవసరమవుతుంది. దేశంలోని పార్లమెంటు మరియు శాసనసభ నియోజకవర్గాల భౌగోళిక విభజనను, పరిమాణాన్ని సమయానుకూలంగా పునర్నిర్వచించడమే ఈ ప్రక్రియ యొక్క లక్ష్యం. రాజ్యాంగంలోని అధికరణ 82 మరియు 170 ప్రకారం, ఇది సవరణల ద్వారా అమలవుతుంది. చివరిసారిగా 2002లో పునర్విభజన జరిగి, 2008లో అమలులోకి వచ్చింది. కానీ రాజ్యాంగ 84వ సవరణ (2002) ప్రకారం, తదుపరి పునర్విభజనను 2026 వరకు నిలిపివేశారు. అంటే, 2026 తర్వాత జరగనున్న జనాభా గణన ఆధారంగా కొత్త డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, 2027 నాటికి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరగవచ్చని అంచనా. ఈ నేపథ్యంలో తెలంగాణలో శాసనసభ స్థానాలు 119 నుండి 153కి పెరగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంశంపై 2014లో వెలువడిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 26వ విభాగంలో స్పష్టంగా ప్రస్తావించ బడింది. అయితే, 2026లోని రాజ్యాంగ పరిమితి పూర్తయ్యే దాకా కేంద్ర ప్రభుత్వం ఈ పెంపును ఆమోదించ లేని స్థితి ఏర్పడింది. ఇక, 2027 పునర్విభజన అనంతరం దీనికి చట్టబద్ధంగా మార్గం సిద్ధమవుతుంది. తెలంగాణలో 2023 జనాభా అంచనాల ప్రకారం రాష్ట్ర మొత్తం జనాభా దాదాపు 4 కోట్ల 35 లక్షలు. ఈలోపు హైదరాబాద్ మెట్రో ప్రాంత జనాభానే దాదాపు 1.1 కోట్లు తో ఉంది. శాసనసభ స్థాయిలో చూస్తే, ప్రస్తుతం ఉన్న 119 నియోజకవర్గాల సగటు జనాభా దాదాపు 3.65 లక్షలు. కానీ కొన్ని పట్టణ నియోజకవర్గాల్లో ఇది 5 లక్షలు దాటిన సందర్భాలున్నాయి, అటు పల్లెలోని నియోజక వర్గాల్లో మాత్రం 2 లక్షలకు లోపే ఉన్న ఉదాహరణలు ఉన్నాయి. ఈ అసమానతలను సరిదిద్దేందుకు, జనాభా సమానమైన నియోజక వర్గాలు ఏర్పరచడం అత్యవసరమవుతుంది. నియోజక వర్గాల సంఖ్యను 119 నుండి 153కి పెంచితే, ప్రతి నియోజకవర్గానికి సగటు జనాభా 2.85 లక్షల పరిధిలో ఉంటుంది. ఇది ప్రజలకు ప్రాతినిధ్యాన్ని మరింత సమీపంగా చేస్తుంది. పైగా ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, కొన్ని జిల్లాల్లో మూడు నియోజక వర్గాలే ఉండగా, ఇతర జిల్లాల్లో ఏడు వరకు ఉన్నాయి. 153 నియోజక వర్గాలు ఏర్పడితే, జిల్లాల వారీగా నియోజకవర్గ పంపిణీ తారతమ్యం తగ్గే అవకాశముంది. పునర్విభజన తర్వాత కొత్త నియోజక వర్గాలు ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలు – మేడ్చల్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, నిర్మల్, జనగామ, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట మొదలైనవి. అలాగే జడ్చర్ల, కందుకూర్, బూదన్ పోచంపల్లి, భువనగిరి, మిర్యాలగూడ, సిద్దిపేట, వంటి అభివృద్ధి చెందిన పట్టణాలు కొత్త నియోజక వర్గాలుగా మారే అవకాశముంది. పునర్విభజన వల్ల కలిగే లాభాలు అనేకం. ప్రథమంగా ప్రజలకు దగ్గరగా ఉండే ప్రజా ప్రతినిధులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ పాలన మరింత సమర్థవంతంగా మారుతుంది. ప్రజా అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యతలు త్వరగా ప్రభుత్వానికి చేరతాయి. వెనుకబడిన ప్రాంతాల సమస్యలు కూడా శాసనసభలో ప్రాధాన్యతతో చర్చకు వస్తాయి. పట్టణాలలోని వృద్ధి చెందిన మున్సిపాలిటీలకు ప్రత్యేక నియోజకవర్గ ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇది మౌలిక సదుపాయాల విస్తరణకు తోడ్పడుతుంది. అయితే సవాళ్లు కూడా తక్కువగా లేవు. శాసనసభ స్థానాల పెంపుతో ప్రతినిధుల ఖర్చులు, సిబ్బంది, కార్యాలయ నిర్వహణ మొదలైనవి ప్రభుత్వంపై ఆర్థిక భారం కలిగిస్తాయి. అంతేగాక, కొత్త నియోజక వర్గాల సరిహద్దులు నిర్ణయించేటప్పుడు సామాజిక, భౌగోళిక, రాజకీయ కోణాలు పరస్పరంగా పోటీ పడే అవకాశం ఉంటుంది. దీనివల్ల కొన్నిచోట్ల ప్రజల నిరసనలు, సంఘర్షణలు తలెత్తే ప్రమాదం కూడా ఉంటుంది. రాజకీయంగా చూస్తే, స్థానాల పెంపుతో స్థానిక నేతల మధ్య పోటీ పెరగడం వల్ల పార్టీల అంతర్గత సమీకరణాలు మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా జరగాలి. కమిషన్ అందుబాటులో ఉన్న తాజా భౌగోళిక, జనాభా గణాంకాలను పరిగణనలోకి తీసుకుని ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా నియోజక వర్గాలను పునర్విభజించాలి. రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ప్రజలు ఈ ప్రక్రియను అంగీకరించి, భాగస్వామ్యం వహించాలి. 2027లో జరగబోయే ఈ పునర్విభజన తెలంగాణ రాజకీయ భవిష్యత్తుకు, పాలనా స్వరూపానికి గణనీయమైన మలుపును ఇస్తుంది. 153 శాసనసభ స్థానాలవైపు జరిగే మార్పు ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు మార్గం వేయ గలదు. ఇది తగిన సమయంలో, సమగ్రంగా, నిబద్ధతతో జరిగితే, తెలంగాణ ప్రజలకు ఇది మెరుగైన పాలనా వ్యవస్థకు నాంది అవుతుంది. ఈ పునర్విభజన ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రాధాన్యతను కల్పిస్తూ – గ్రామీణ, పట్టణ, వలస జనాభా ప్రాంతాలకు సమపాళ్లలో ప్రతినిధ్యం ఇచ్చే విధంగా సాగాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్య లక్ష్యాన్ని సాధించిన ఫలితం రావచ్చు.

# భాషలకు వారధిగా ఇంగ్లీషు

ఇంగ్లీష్ భాష ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన, విస్తృతంగా మాట్లాడే భాషలలో ఒకటి. ఇది కేవలం ఒక భాష కాదు, సాంస్కృతిక, ఆర్థిక, విద్య, సాంకేతిక రంగాలలో వంతెనగా పని చేస్తుంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇంగ్లీష్ మాట్లాడే వారిని అవమానకరంగా వ్యాఖ్యానించారు. ఇంగ్లీష్ భాష ప్రపంచంలోని వివిధ దేశాలు, సంస్కృతుల మధ్య సంభాషణకు సాధనంగా ఉంది. భారతదేశం వంటి బహుభాషా దేశంలో, హిందీ, తెలుగు, తమిళం వంటి భాషలతోపాటు ఇంగ్లీష్ ఒక సామాన్య భాషగా పనిచేస్తుంది. ఉదాహరణకు, ఒక తెలుగు వ్యక్తి, ఒక బెంగాలీ వ్యక్తితో ఇంగ్లీష్‌లో సులభంగా మాట్లాడగలడు. అంతర్జాతీయ సమావేశాలు, వాణిజ్య ఒప్పందాలు, దౌత్యసంబంధాలలో ఇంగ్లీష్ ఒక కీలక భాషగా ఉంది. ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలలో ఇంగ్లీష్ అధికారిక భాషగా ఉపయోగించబడుతుంది. ఇంగ్లీష్ భాష విద్య, ఉద్యోగ రంగాలలో అపారమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సాంకేతిక కంపెనీలు ఇంగ్లీష్‌ను ప్రధాన భాషగా ఉపయోగిస్తాయి. భారతదేశంలోని ఐఐటి, ఐఐఎం వంటి సంస్థలలో ఇంగ్లీష్‌లోనే బోధన జరుగుతుంది. ఉదాహరణకు, ఒక గ్రామీణ యువకుడు ఇంగ్లీష్ నేర్చుకొని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా అమెరికాలో ఉద్యోగం సంపాదించవచ్చు. ఇంగ్లీష్ లేకపోతే అతని అవకాశాలు పరిమితమవుతాయి. ఇంగ్లీష్ ఇంటర్నెట్, సాంకేతికత రంగాలలో ఆధిపత్య భాష. వికీపీడియా, యూట్యూబ్, గూగుల్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో అత్యధిక సమాచారం ఇంగ్లీష్‌లో ఉంటుంది. భారతీయ విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల ఆన్‌లైన్ కోర్సులు, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో ముందుకు వెళ్తున్నారు. ఉదాహరణకు, పైథాన్, జావా వంటి ప్రోగ్రామింగ్ భాషల డాక్యుమెంటేషన్ ఇంగ్లీష్‌లోనే ఉంటుంది. ఇంగ్లీష్ తెలియకపోతే, ఈ రంగాలలో రాణించడం కష్టం. ఇంగ్లీష్ భాష ద్వారా ప్రపంచ సాహిత్యం, సినిమాలు, సంగీతం భారతీయులకు అందుబాటులోకి వచ్చాయి. షేక్స్‌పియర్, జెకె రౌలింగ్ వంటి రచయితల రచనలు, హాలీవుడ్ సినిమాలు ఇంగ్లీష్‌లోనే ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందాయి. అదే విధంగా, భారతీయ రచయితలు అరుంధతీ రాయ్, సల్మాన్ రుష్దీ ఇంగ్లీష్‌లో రాసిన నవలలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇంగ్లీష్ లేకపోతే, ఈ సాంస్కృతిక వినిమయం సాధ్యపడేది కాదు. భారత దేశంలో ఇంగ్లీష్ ఒక అధికారిక భాషగా, న్యాయ వ్యవస్థ, పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తుంది. సుప్రీం కోర్టు, పార్లమెంటు చర్చలలో ఇంగ్లీష్ వాడబడుతున్నది.ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగాలలో ముందుకు వెళ్తున్నారు. ఉదాహరణకు, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలలో ఐటి రంగంలో ఇంగ్లీష్ తప్పనిసరి. ఇంగ్లీష్ మాట్లాడగలిగే వ్యక్తులు సమాజంలో గౌరవం, ఆత్మవిశ్వాసం పొందుతారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల గ్రామీణ యువతకు నగరాలలో, అంతర్జాతీయ స్థాయిలో సమానంగా పోటీపడే అవకాశం లభిస్తుంది. ఉదాహరణకు, ఒక రైతు కుమారుడు ఇంగ్లీష్ నేర్చుకొని బిపిఒ ఉద్యోగంలో చేరి తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవచ్చు. చివరిగా%ా% ఇంగ్లీష్ భాషను అవమానించడం కంటే, దాని ప్రాముఖ్యతను గుర్తించి, భారతీయ భాషలతో సమన్వయం చేస్తూ ప్రోత్సహించాలి. ఇంగ్లీష్ ఒక భాష కాదు, అది జ్ఞానం, అనేక అవకాశాలు ఇచ్చే జ్ఞాన భాండాగారం, ప్రపంచ సమైక్యతకు ద్వారం. హిందీ, తెలుగు, సంస్కృతం వంటి భాషలతో పాటు ఇంగ్లీష్‌ను కూడా నేర్చుకోవడం ద్వారా భారతీయ యువత ప్రపంచ స్థాయిలో రాణించగలరు.


అమిత్ షా ఈ భాష గొప్పతనాన్ని అర్థం చేసుకొని, అన్ని భాషలను సమానంగా గౌరవించే విధంగా మాట్లాడాలని కోరుతున్నాం. నిజానికి భాష అవసరం భావ వ్యక్తీకరణకు తోడ్పడేదే. ఒక్కొక్క సారి మౌనం కూడా భాషే. మన మనోభావాలను (ఫీలింగ్స్)ను వ్యక్తం చేస్తుంది. అన్ని భాషలూ గొప్పవే. ఇందులో ఎక్కువ, తక్కువ అనే అభిప్రాయాలు అవసరం లేదు. లిపి లేని భాషలు కూడా వేల సంఖ్యలో భావం పంచుకోవటానికి ఉపయోగపడుతున్నాయి. ఏదిఏమైనా మన 'అమ్మ' భాష, మనం పెరిగిన పరిసరాల్లో వినిపించిన భాష, పాఠశాలలో నేర్చుకున్న భాషలు మన విజ్ఞాన పరిధిలను విస్తరింపచేసేవే. ప్రతి భాషకు తనదైన ఒక ప్రత్యేక ఉంటుంది. ప్రతి భాషలో పదాలలో స్పష్టమైన ఉచ్చారణ ఆ భాషకు ప్రాణం. భాషలో ప్రాంతీయ 'యాస' ఆ భాషకు ఆభరణం. ఏ భాష 'యాస' ఆ భాషకు సహజ 'సౌందర్యాన్ని', 'సొగసును' ఆవిష్కరిస్తుంది. ఒక భాషలోని భావాలు సాహిత్యం ద్వారా వ్యక్తం అవుతుంది. ఈసారి సాహిత్యం ఇతర భాషల్లోకి అనువాదం చేయబడితే కొంత మేరకు 'ఒరిజినాల్టీ ' తగ్గినప్పటికీ ఆ భాషలో భావాలు ఇతరులకు తెలియవస్తుంది. ఏ భాష అయినా సరే రాణించాలీ అంటే భాషకు ధారణ, గౌరవం లభించాలి. ఆ భాషకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉండాలి. రాజ్యం ఆదరణ ఎంత ఉంటే అంతగా ఆ భాష రాణిస్తుంది. మనకు ఎన్ని భాషలు తెలిస్తే అంతగా మన జ్ఞాన పరిధి, అంతగా నలుదిశలా వ్యాపిస్తుంది. అన్ని భాషలను మన రాగద్వేషాలకు అతీతంగా ప్రేమించగలగాలి. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఏ భాషను తక్కువ చేసి చూడరాదు. మనకు ఫలానా భాష రానంత మాత్రాన ఆ భాష వ్యర్థ కాదు. ఏ భాష గొప్పతనం దానిదే.

# లడ్డులో కెమికల్ తో కూడిన ఆయిల్

## తేల్చి చెప్పిన దర్యాప్తు బృందం

తిరుమల, జూన్ 27, టీటీడీ లడ్డూ వివాదం ఒక కొలిక్కి వచ్చేలా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిపారని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఇది పెను వివాదానికి దారి తీసింది. దీంతో సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్ది నెలలుగా ఈ బృందం తిరుమల కేంద్రంగా విచారణ చేపట్టింది. లడ్డు వివాదానికి సంబంధించి విచారణ ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం జరిగింది. అయితే శ్రీవారి లడ్డు తయారీకే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో సైతం ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టుకు నివేదించడం విశేషం. కొద్ది రోజులుగా సిబిఐ అధికారి నేతృత్వంలో ఈ విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల విచారణ నివేదికను హైకోర్టుకు అందించింది ఈ బృందం. తిరుమల తో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, విజయవాడ, కనకదుర్గ, ద్వారకాతిరుమల, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయాల్లో ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తమ దర్యాప్తులో తేలినట్లు సిబిఐ అడ్వకేట్ హైకోర్టుకు నివేదించారు. అయితే ఇది కల్తీ నెయ్యి అనడం కంటే ఆవు నెయ్యి పేరుతో పామాయిల్ లో కెమికల్స్ కలిపి ఆవు నెయ్యిల కనబడేలా, సువాసన వచ్చేలా చేసి ప్రసాదాలకు సరఫరా చేశారని కోర్టుకు నివేదించారు. దీంతో జంతువు అనే పదం రాకుండా.. పామాయిల్ అని నివేదించడం ఈ కేసులో కీలక పరిణామంగా భావిస్తున్నారు. భక్తుల ఆందోళన తిరుమలలోతయారీకి వినియోగించే నెయ్యిలో జంతువు కలిసిందనే వార్త యావత్ ప్రపంచంలో ఉన్న శ్రీవారి భక్తులను కలచివేసింది. అయితే దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. రాజకీయ దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం తిరుమలలో జంతువు కలిపారని ఆరోపిస్తున్నారని.. నిష్పక్షపాత విచారణ జరగాలని టీటీడీ పూర్వపు అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక బృందాన్ని నియమించింది. దీనికి సిబిఐ అధికారి నేతృత్వం వహిస్తున్నారు. అయితే ఇప్పటికే దీనికి సంబంధించి చాలా మంది అరెస్టులు కూడా జరిగాయి. అయితే ఇప్పుడు కేసు తుది దశకు చేరుకుంటోంది. నెయ్యిలో కల్తీ అయితే జరిగిందని అది పామాయిల్ తో కూడిన కెమికల్ అని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కానీ అసలు విషయం పై క్లారిటీ రానుంది కొద్దిరోజుల్లో.. అంతవరకు వెయిట్ చేయక తప్పదు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



అనకాపల్లి జిల్లా కశింకోట(మం)ఉగ్గిన పాలెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఆగి ఉన్న లారీని అదుపుతప్పిన కూరగాయల వ్యాన్ డీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్,మహిళ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే గాయపడిన వారిని అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కసింకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో

# కొత్త ప్లాన్ లతో జగన్ వ్యూహాలు



విజయవాడ, జూన్ 27, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మానసికంగా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. తనను జైలుకు పంపడానికి కూటమి ప్రభుత్వం రెడీ అవుతుందని భావిస్తున్నారు. అందుకోసమే ఐదు వారాల పాటు ఉద్యమ కార్యాచరణను ప్లాన్ చేశారు. నేతలను నియోజకవర్గాలలో యాక్టివ్ చేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇకపై తన పర్యటనలపై కూడా ఆంక్షలు ఖచ్చితంగా ఉంటాయని భావించిన జగన్ నియోజకవర్గాల్లోనే జనం వద్దకు నేతలను పంపి వారిని నాలుగేళ్ల ముందే ఎన్నికలకు సిద్ధం చేయాలని రెడీ అవుతున్నారు. అయితే నాలుగేళ్ల ముందు నుంచి నేతలు ఏ మేరకు గ్రౌండ్ లెవెల్ లోకి కాలు మోపుతారన్నది మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. జగన్ వస్తే తప్ప నేతలు కదలని పరిస్థితులున్నాయి.ఒకవైపు మద్యం కేసు, మరొక వైపు సింగయ్య మృతి కేసు ఇలా వరస కేసులు జగన్ ను చుట్టుముట్టేలా కనపడుతున్నాయి. మద్యం కేసులో ఇప్పటికే తొమ్మిది మందిని అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం మోహిత్ రెడ్డిని విచారించనుంది. ఆ తర్వాత మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయి. చివారఖరుగా జగన్ వైపు సిట్ చూసే అవకాశముందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మరొక వైపు ఇదే కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఈ కేసును సీరియస్ గా తీసుకుని మద్యం కుంభకోణం ద్వారా అందిన నిధులను మనీలాండరింగ్ చేసినట్లు కూడా ఈడీ తన కోణంలో దర్యాప్తు చేస్తుంది. మద్యం కుంభకోణంలో వచ్చిన నగదును కొంత భాగం మొన్నటి ఎన్నికలకు వినియోగించారని సిట్ దర్యాప్తులో వెల్లడయింది. నేతలను అరెస్ట్ చేసినంత మాత్రాన పార్టీ బలహీనం కాదు. అదే పార్టీ అధినేత ను కేసుల్లో ఇరికిస్తే నేతల నుంచి క్యాడర్ వరకూ భయపడే అవకాశముందని భావించి త్వరలోనే జగన్ అరెస్ట్ జరగవచ్చున్న ప్రచారం ఏపీ వ్యాప్తంగా చర్చజరుగుతుంది. దీంతో పాటు జగన్ కూడా అరెస్ట్ కావడానికి మానసికంగా సిద్ధంగానే ఉన్నారు. అందుకే ప్రతి సమావేశంలో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే మూడు నాలుగు నెలల తర్వాత బెయిల్ పై బయటకు వస్తామని, భయపడేది లేదని చెబుతుండటం ఇందుకు అద్దం పడుతుంది. అందుకే జగన్ కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంలో చంద్రబాబు సర్కార్ పై నేరుగా ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమయ్యారని కనపడుతుంది. దాదాపు నలభై రోజుల పాటు సాగే రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో తర్వాత మరొక కార్యక్రమంతో జనం ముందుకు వెళ్లాలని జగన్ టీం ప్లాన్ చేసుకున్నట్లు కనపడుతుంది. అందుకోసం వరసగా ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారికి మద్దతుగా ఒకదాని వెంట మరొకటి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. ఇప్పటికే జగన్ టీం దీనికిసంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒకవేళ తాను జైలుకు వెళ్లినా నేతలు ఆ కార్యక్రమాలను అమలు చేసేలా ప్లాన్ చే?యాలని ముఖ్య నేతలకు జగన్ ఇప్పటికే సూచించినట్లు తెలిసింది. ఏడాది ముందు నుంచే పదకొండు సీట్లు వచ్చినా క్యాడర్ లో నీరసం ఆవరించకుండా వివిధ పర్యటనలు చేస్తున్న జగన్ పార్టీకి ఊపు తేవడమే కాకుండా ప్రాణం పోయడానికి మరి తాజా కార్యక్రమాలు ఏ మేరకు పనిచేస్తాయన్నది వేచి చూడాలి.

# కర్నూలులో రిలయన్స్ భారీ పరిశ్రమ

కర్నూలు, జూన్ 27, కర్నూలు వద్ద భారీ పరిశ్రమ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.1,622 కోట్లతో శీతలపానీయాల పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. పరిశ్రమ ఏర్పాటుతో 1200 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఎస్ఐపీబీ సమావేశంలో ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.

ఓర్వకల్లు ఏపీఐఐసీ ల్యాండ్ లో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు. ఎకరాకు రూ.30 లక్షల చొప్పున ప్లాంటుకు 80 ఎకరాలు కేటాయిస్తారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 ప్రకారం ప్రోత్సాహకాలు అందిస్తారు. 2026 డిసెంబర్ లోగా ఉత్పత్తి ప్రారంభించాలని రిలయన్స్ సంస్థకు గడువు విధించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ ఛైర్మన్, ఎండీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ప్రాజెక్ట్ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తారు. ఈ యూనిట్‌లో ప్యాకేజ్డ్ కార్బోనేటెడ్ శీతల పానీయాలు (సాఫ్ట్ డ్రింక్స్) , ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ వంటివి తయారు చేస్తారు.

ఈ యూనిట్‌లో బాట్లింగ్ లైన్, వేర్‌హౌసింగ్, వాటర్ ట్రీట్‌మెంట్ సౌకర్యం, అడ్మినిస్ట్రేటివ్ భవనాలు ఉంటాయి.రిలయన్స్ 2022లో రూ. 22 కోట్లకు కాంపా కోలా బ్రాండ్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ బ్రాండ్ 1970, 1980లలో భారతదేశంలో ప్రముఖ శీతల పానీయ బ్రాండ్‌గా ఉండేది. దీనిని "న్యూ ఇండియా" కోసం సమకాలీన రూపంలో తిరిగి ప్రవేశపెట్టాలని రిలయన్స్ నిర్ణయించుకుదం?. కర్నూలు ప్లాంట్ రిలయన్స్ ఫాస్ట్-మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ విభాగంలో భాగంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇది దేశీయ బ్రాండ్‌లను ప్రోత్సహించడం, భారతీయ వినియోగదారులకు సరసమైన ధరలలో అధిక నాణ్యత ఉత్పత్తులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శీతల పానీయాల (సాఫ్ట్ డ్రింక్స్) , ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తులను తయారు చేస్తుంది. కాంపా కోలా కాంపా లెమన్ , కాంపా ఆరెంజ్ , పవర్ అప్ , సుర్ వాటర్ వంటి ఉత్పత్తులు ఉన్నాయి. ఈ బ్రాండ్ నినాదంతో స్థానిక వినియోగదారులను ఆకర్షించేలా సిద్ధం చేశారు. ఈ ఉత్పత్తులు కోకా-కోలా, పెప్సీ వంటి అంతర్జాతీయ బ్రాండ్‌లతో పోటీపడేందుకు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్లాంట్ కర్నూలు జిల్లాలో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు స్థానిక వ్యాపారులకు, సరఫరాదారులకు అవకాశాలను కల్పిస్తుంది. రిలయన్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఇతర పెట్టుబడులను కూడా ప్రకటించింది,

ఇందులో రూ. 65,000 కోట్లతో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటు ఉంది, దీనిలో మొదటి ప్లాంట్ ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో ప్రారంభించారు.

# నల్లగా మారుతున్న సముద్రం...

విశాఖపట్టణం, జూన్ 27 ముఖ్యంగా ఆర్కే బీచ్ లో కోస్టల్ బ్యాటరీ నుంచి నో వాటర్ హోటల్ ఎదురుగా ఉన్న చిల్డ్రన్స్ పార్క్ వరకు ఇసుక తిన్నెలు నల్లగా మారిపోయాయి. దీంతో విశాఖకు ఏమయింది అంటూ ఎక్కువమంది చర్చించుకుంటున్నారు. రకరకాల అంశాలు తెరపైకి వస్తున్నాయి. విశాఖ తీర ప్రాంతంలో వింత పరిస్థితి కనిపిస్తోంది. తీరంలో ఉన్న ఇసుక ఒక్కసారిగా రంగు మారుతోంది. నల్లగా మారుతుండడంతో పర్యాటకులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పెద్ద ఎత్తున వ్యర్థాలు, కాలుష్యం కారణంగా ఇలా రంగు మారిందన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు వాతావరణం లో మార్పులు వల్ల కూడా ఇసుక నల్లగా మారింది అంటున్నారు. గతంలో కూడా విశాఖ తీరంలో ఇసుక రంగు మారిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆర్కే బీచ్ లో కోస్టల్ బ్యాటరీ నుంచి నో వాటర్ హోటల్ ఎదురుగా ఉన్న చిల్డ్రన్స్ పార్క్ వరకు ఇసుక తిన్నెలు నల్లగా మారిపోయాయి. దీంతో విశాఖకు ఏమయింది అంటూ ఎక్కువమంది చర్చించుకుంటున్నారు. రకరకాల అంశాలు తెరపైకి వస్తున్నాయి. విశాఖను రాజధానిగా ప్రకటించి.. శాపాన్ని మూటగట్టుకునేలా చేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.అయితే విశాఖ తీరంలో ఇసుక రంగు మారడానికి వ్యర్థాలు నీటిలో కలవడమే ప్రధాన కారణం అన్న టాక్ వినిపిస్తోంది. కానీ నిపుణులు మాత్రం అది కాదంటున్నారు. ఇసుకలో ఉండే లైట్, హెవీ మినరల్స్ విడిపోవడం వల్లే తీరం నల్లగా మారిందని చెబుతున్నారు. వాతావరణ మార్పుల వల్ల అలల ఉధృతి పెరిగినప్పుడు తీరంలో ఉండే లైట్ మినరల్స్ నీటితో పాటు సముద్రం లోపల కు వెళ్లిపోతాయి. హెవీ మినరల్స్ తీరంలోనే ఉండిపోతాయి. బరువుగా ఉండే ఈ మినరల్స్ లో ఎక్కువగా ఇలమనైట్, రుటైల్, జింకాన్, గార్నెట్, సిలిమినైట్ వంటివి ఉంటాయి. బీచ్ నల్లగా మారడానికి ప్రధానంగా ఇలమనైట్, రుటైల్ వంటి హెవీ మినరల్స్ కారణమని నిపుణులు చెబుతున్నారు. ఈ రెండు నల్లగా ఉండడం వల్లే తీరమంతా ఆ రంగులోకి మారుతుంది అంటున్నారు.తీరంలో అలల తాకిడి ఎక్కడ అధికంగా ఉంటుందో అక్కడే ఇలాంటి పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. రెండు రోజులుగా వాతావరణం లో మార్పులు వచ్చాయి. దీంతో అలల ఉధృతి కూడా పెరిగింది. ఈ కారణంగానే తీరంలో హెవీ మినరల్స్, లైట్ మినరల్స్ విడిపోయి ఇసుక తిన్నెలు నల్లగా మారుతున్నాయని అనుమానాలు ఉన్నాయి.. అయితే బీచ్ లో ఇసుక రంగు నల్లగా మారడంతో పర్యాటకులతో పాటు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకునే ఈ ప్రాంతం ఇలా కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. మరోవైపు రాజధానిగా ఎంపిక చేసిన నగరం ఇలా మారిందేంటి అని సోషల్ మీడియాలో సైతం ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఇదో వైరల్ అంశంగా కూడా మారిపోయింది

ఒకప్పుడు రాష్ట్ర రాజధాని అని గర్వంగా చెప్పుకు బతికేటోళ్లు

ఈరోజు ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ అంత యోగా మ్యాట్లు దొబ్బేసుకుపోయినోళ్లు అని ట్రోల్ అవుతున్నారు.

రాజధాని పోయే, పరువు పోయే

ఇదంతా సరిపోనట్టు రాష్ట్రానికి తగిలిన శాపం వల్ల ఇలా తీర ప్రాంతం అంతా ఇలా నల్లగా మారిపోతుందా ఏంటి

# చంద్రబాబు వ్యాఖ్యలు..

# విశ్వాసం పెంచేందుకేనా



విజయవాడ, జూన్ 27,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుల్లు కాన్ఫిడెన్స్ లో ఉన్నారు. ఆయన ఎక్కడకు వెళ్లినా ఒక మాట మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు. మళ్లీ ఆ భూతాన్ని రానివ్వనంటూ వివిధ వర్గాల వారికి హామీ ఇస్తున్నారు. అంటే జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కారని చంద్రబాబు ఫిక్స్ అయినట్లే కనిపిస్తుంది. తాజాగా ఫిక్కీ సమావేశంలోనూ జగన్ పేరు ఎత్తకుండా ఆ భూతాన్ని మళ్లీ రానివ్వనని, నాది హామీ అంటూ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. కొత్త రాష్ట్రంలోనూ, నూతన రాజధానిలోనూ పెట్టుబడులు సమకూరాలంటే ఖచ్చితంగా అలాంటి హామీ ఇవ్వాల్సిందేనని, అందుకే చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండ ఉండి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వినపడుతున్నాయి.. రాకుండా అడ్డుకోవడానికి చంద్రబాబు వల్ల సాధ్యం కాదు. కాకపోవచ్చు కూడా. అధికార పార్టీ అది ఏదైనా.. వైసీపీ అయినా టీడీపీ అయినా మరొకటి అయినా ప్రజలు మార్పు కోరుకుంటారు. రానివ్వకుండా ఉండేది ఓటర్లు మాత్రమేనని వైసీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబు చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారని, ఏడాదిలోనే ఒక ప్రభుత్వంపై ఇంతటి వ్యతిరేకత వ్యక్తమవ్వడం ఎక్కడా చూడాలేదని వైఎస్ జగన్ సాక్షాత్తూ వ్యాఖ్యానించారు. అధికార పార్టీపై సహజంగా వ్యతిరేకత ఉంటుంది. ఎంత మంచి చేసినా కొందరికే అందుతుంది. మిగిలిన వారిలో అసంతృప్తి రగులుతుంది. మరొకవైపు ఎమ్మెల్యేలపై పెరిగే అసంతృప్తి ఎన్నికల సమయానికి కాని తెలియదు.. వైసీపీ అధినేత జగన్ కూడా ఆ అసంతృప్తిని గమనించి చాలా మంది ఎమ్మెల్యేలను మొన్నటి ఎన్నికల్లో నియోజకవర్గాలనే మార్చారు. మంత్రులను కూడా వదిలిపెట్టకుండా షిఫ్ట్ చేసేశారు. అయినా అలా మార్చిన వారిలో ఎవరూ గెలవకపోవడం ఇక్కడ చూడాలి. ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును కూడా ప్రజలు బేరీజు వేసుకుంటారు. ఏపీ ఎన్నికలు పార్లమెంటు, అసెంబ్లీ ఒకేసారి జరుగుతాయి కాబట్టి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పనితీరు ప్రభావం కూడా కొంత పడుతుంది. అది అడ్వాంటేజీగా మరుతుందా? లేక అదే ఇబ్బందిగా తలెత్తుతుందా? అన్నది ఫలితాల తర్వాత మాత్రమే తేలుతుంది. అంతే కాని నేతల చేతుల్లో ఒకరి గెలుపును అడ్డుకోవడమంటే ఇప్పటికీ కొందరే దశాబ్దాల నుంచి ముఖ్యమంత్రులుగా చెలామణి అయ్యేవారు. తమిళనాడు వంటి రాష్ట్రంలో బీజేపీ ఇప్పటి వరకూ కాలుమోపకపోవడాన్ని కూడా ఉదహరిస్తున్నారు. అది ఎన్ని ట్రిక్కులు ప్లే చేసినా చివరకు తమిళనాడు విషయానికి వచ్చేసరికి రాజకీయంగా ఇబ్బంది పడుతుంది. అక్కడ పొత్తులు కూడా పనిచేయడం లేదు. తెలంగాణలోనూ సుదీర్ఘకాలం నుంచి చేస్తున్న పోరాటం విజయం వైపు నడవలేదు. మహారాష్ట్రలో ఒకసారి బీజేపీని కూడా కాదని అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రజలు పట్టం కట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే నేతల చేతుల్లో ఒకరి గెలుపు ఆపడం సాధ్యపడదని, అయితే ఆ మాత్రం నమ్మకం లేకపోతే ముందుకు వెళ్లలేక అలా చెప్పుకుంటూ వెళతారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మూడు పార్టీలు కలిసినా విజయం సాధిస్తాయన్న నమ్మకం ఉండదు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత మూడు పార్టీలపై పడుతుంది.నిరుద్యోగులకు అసలైన పండగ అందరూ కార్యకర్తలకు... తెలంగాణలో వరసగా రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి కూడా తమదే విజయమని కేసీఆర్ ధీమాగా ఉన్నారు. తానే శాశ్వత ముఖ్యమంత్రి భ్రమించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను పెద్దగా మార్పు చేయకుండానే ఎన్నికలకు వెళ్లి చేతులు కాల్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇక కార్యకర్తలకు అందరికీ న్యాయం జరగదు. ఏ పార్టీ అయినా కొందరికే వారి అవసరాలను తీర్చగలుగుతుంది. స్థానిక ఎమ్మెల్యేలు కూడా వేల సంఖ్యలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలను మెప్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే కార్యకర్తలు కూడా ప్రతి ఎన్నికల్లో తమ వైఖరిని మార్చుకుంటారన్న రాజకీయ విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరి భూతాన్ని రానివ్వనన్న ధైర్యం చంద్రబాబు లో రావడానికి కారణమేంటో మాత్రం తెలియదు.

# జనసేనలోకి ధర్మాన

శ్రీకాకుళం, జూన్ 27, జిల్లా కేంద్రం శ్రీకాకుళం నియోజకవర్గంలో సంక్లిష్ట రాజకీయ పరిస్థితులు ఉంటాయి. అక్కడ తెలుగుదేశం పార్టీకి పట్టు ఎక్కువ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటే తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందికరమని... ఆ వైసీపీ సీనియర్ జనసేనలో చేరుతారా? కుమారుడి భవిష్యత్తు కోసం కీలక నిర్ణయం తీసుకోనున్నారా? వైయస్సార్ కాంగ్రెస్ ఏమంత శ్రేయస్కరం కాదని భావిస్తున్నారా? భవిష్యత్తు అంచనాకు వచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇంతకీ ఎవరా నేత? ఏంటా కథ? అంటే ఏపీలో సీనియర్ మోస్ట్ పొలిటీషియన్ ధర్మాన ప్రసాదరావు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన ఏమంత యాక్టివ్ గా లేరు. పార్టీ కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం లేదు. గత కొద్ది రోజులుగా ఊగిసలాటలో ఉన్నారు. తాజాగా ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీలోసుదీర్ఘకాలం పనిచేశారు ధర్మాన ప్రసాదరావు. 1989 ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. చిన్న వయసులోనే మంత్రి పదవి అందుకున్నారు. అటు తరువాత 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో కీలక మంత్రి పదవి అందుకున్నారు. 2014 వరకు పదేళ్ల పాటు ఉమ్మడి ఏపీలో మంత్రి పదవిలో కొనసాగారు. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయగా దానిని తీవ్రంగా వ్యతిరేకించారు. కానీ ప్రత్యామ్నాయం లేకపోవడంతో 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున మూడుసార్లు పోటీ చేసి ఒకసారి మాత్రమే గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో టిడిపి ఓ సాధారణ అభ్యర్థిని పెట్టగా.. ఆయన చేతిలో ఘోరంగా ఓడిపోయారు. 52 వేల ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు.జిల్లా కేంద్రం శ్రీకాకుళంనియోజకవర్గంలో సంక్లిష్ట రాజకీయ పరిస్థితులు ఉంటాయి. అక్కడ తెలుగుదేశం పార్టీకి పట్టు ఎక్కువ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటే తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందికరమని ధర్మాన ప్రసాదరావు భావిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో కుమార్ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించేందుకు ప్రయత్నించారు. జగన్ నిరాకరించడంతో అయిష్టంగానే పోటీ చేశారు. కానీ దారుణ పరాజయం ఎదురయింది. అప్పటినుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.ఇప్పుడు జనసేన నాయకత్వం నుంచి ఆయనకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం సాగుతోంది. కుమార్ రెడ్డితో సహా ఆయన జనసేనలోకి వెళ్తారని టాక్ నడుస్తోంది. కూటమి ప్రభుత్వంలో ధర్మాన ప్రసాదరావు పెద్దరికానికి గౌరవం లభించేలా ఒప్పందం జరిగినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో పొత్తులో భాగంగా ధర్మాన ప్రసాదరావు కుమారుడికి ఏదో ఒకచోట సర్దుబాటు చేస్తారని తెలుస్తోంది. ఒకవేళ ధర్మాన ప్రసాదరావు పార్టీ మారితే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో నూకలు చెల్లినట్టే. అయితే ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ధర్మాన ప్రసాదరావు సోదరుడు కృష్ణదాస్ ఉన్నారు. ఆయన మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# 345 పార్టీల తొలగింపు

న్యూఢిల్లీ, జూన్ 27, (న్యూస్ పల్స్) కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది..2019 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయని 345 పార్టీలను.. రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ ప్రక్రియను త్వరలోనే ప్రారంభించబోతున్నట్టు ఎన్నికల సంఘం పేర్కొంది.కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది..2019 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను.. రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఇలా గత ఆరేళ్లుగా ఏ ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయకుండా, ఎన్నికల సంఘం ముఖ్యమైన షరతును నెరవేర్చడంలో 345 రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఈసీ తెలిపింది.పార్టీలు గత కొంత కాలంగా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, దేశవ్యాప్తంగా ఎక్కడా తమ కార్యాలయాలను కూడా జరపలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే సదరు పార్టీలను రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగించే అంశంపై నిర్ణయం తీసుకోనున్నా?టు తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 2,800కు పైగా గుర్తింపు లేని పార్టీలు ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయ్యి ఉన్నాయని ఈసీ పేర్కొంది. వీటిని తొలగించే ప్రక్రియను త్వరలోనే ప్రారంభించనున్నట్టు ఈసీ తెలిపింది.ఓటరు జాబితాలో అక్రమంగా చేరిన వారు, విదేశాల నుంచి వలస వచ్చిన వారు, మరణించినవారి పేర్లు తొలగించడానికి కొత్తగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రారంభించింది ఈ నేపథ్యంలో, ఓటుగా నమోదు కావాలంటే పుట్టిన తేదీ, జన్మించిన ప్రదేశాన్ని రుజువు చేసే ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ చర్యలు భారత పౌరసత్వ చట్టం, 1955లో పేర్కొన్న నిబంధనల ఆధారంగా తీసుకున్నవిగా ఈసీ స్పష్టం చేసింది. ఈసీ తెలిపిన ప్రకారం, గతంలో ఇంటెన్సివ్ రివిజన్ చివరిసారిగా 2003లో జరిగింది. అయితే, అప్పటి నుంచి దేశంలో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త ఓటర్లు వచ్చారు, చాలా మంది వలసబాటపట్టారు. కొందరి మరణాలు అధికారికంగా నమోదు కాలేదు. కొన్ని చోట్ల అక్రమ వలసదారులు ఓటర్ల జాబితాలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి ఇంటెన్సివ్ రివిజన్ ప్రాధాన్యత పెరిగింది. ఇది కేవలం ఓటర్ల జాబితా పరిశుద్ధతకే కాకుండా, ప్రజాస్వామ్యంలో నమ్మకాన్ని పెంచే మార్గంగా కూడా కనిపిస్తోంది

# అఖండ గోదావరి ప్రాజెక్ట్ అంటే ఏంటీ

రాజమండ్రి, జూన్ 27,2027 గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రిని డెవలప్ చేసేందుకు దాదాపు 95 కోట్లతో టూరిజం శాఖ అభివృద్ధి పనులు చేపట్టింది. దీనికి కేంద్ర సహాయం కూడా లభిస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రాజమండ్రిలో దీనికి శంకుస్థాపన చేశారు. ఇంతకూ అఖండ గోదారి ప్రాజెక్టు అంటే ఏమిటి? రాజమండ్రిలో ఏ ఏ ప్రాంతాల అభివృద్ధి చేస్తారు..రాజమండ్రిలోని గోదావరి తీరానికి పుష్కర్ ఘాట్ అనేది ఒక ఐకాన్ గా మారిపోయింది. ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమమైనా పుష్కర్ ఘాట్ లోనే జరగుతోంది. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రాజమండ్రి పుష్కర్ ఘాట్ శాశ్వత ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చనున్నారు.చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మించనున్నారు.దీన్ని ఒక మల్టీ ఫంక్షనల్ టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ క్రమంలో చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా దీన్ని మార్చేస్తారు. 2.7 కి.మీ ల పొడవైన వంతెనపై ఒక్కొక్కటి 48 మీటర్ల విస్తీర్ణంలో 57 స్పాన్‌లు ఉన్నాయి.. వీటిలో 18 స్పాన్‌లను అభివృద్ధి చేస్తారు.

? హేవలాక్ వంతెన ప్రాంతంలో జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హోలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నారు.

? 100 మీటర్ల విస్తీర్ణంలో ఆకర్షణీయమైన జలపాతాలు, వాటర్ స్ప్రేలు, నీటి మీద తేలుతూ ప్రయాణించేలా వినూత్నమైన క్యాస్కేడింగ్ ఫౌంటెన్ డిజైన్లు, లైట్ అండ్ సౌండ్ షోలు ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులకు మధురమైన అనుభూతిని కల్పించనున్నారు.

విదేశాల తరహా గాజు వంతెన:

100 మీటర్ల గాజు వంతెన ఏర్పాటు చేసి పర్యాటకులకు పగిలిన గాజుపై నడిచే అనుభూతిని అందించనున్నట్టు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటకుల భద్రతతో పాటు వారు మంచి అనుభూతికి లోనయ్యేలా గాజు వంతెనను తీర్చిదిద్దనున్నారు

? ట్రెజర్ హంట్స్, వీడియో గేమ్ లు, ఇంటరాక్టివ్ ఫన్ వంటి కార్యక్రమాలతో అన్ని వయస్సుల వారు ఆనందంగా గడిపేలా 100-మీటర్లలో గేమింగ్ జోన్ ఏర్పాటు చేయనున్నారు. కుటుంబం, స్నేహితులతో సరదాగా గడిపులా, కొత్త నైపుణ్యాలు నేర్చుకునేలా దీన్ని తీర్చిదిద్దనున్నట్టు దుర్గేష్ అన్నారు.

? భారతదేశ అంతరిక్ష విజయాల నుంచి ప్రేరణ పొందిన అంతరిక్ష పరిశోధన నేపథ్య ప్రాంతంగా ప్లానిటోరియం స్పేస్ థీమ్ ఉండనుంది. తద్వారా సందర్శకులు సున్నా గురుత్వాకర్షణను అనుభూతి పొందడం, నక్షత్రరాశులను అన్వేషించడం, విశ్వం గురించి తెలుసుకోవడం వంటి అంశాలు నేర్చుకునేందుకు వీలు కలుగుతుంది. అంతేగాక అంతరిక్ష ఔత్సాహికులకు ఇది విద్యాపరమైన జ్ఞానాన్ని అందించేందుకు అవకాశం ఉంది .

అర్బన్ హ్యాట్ క్రాఫ్ట్ బజార్ :

? ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పేలా రంగు రంగులతో కూడిన సుమారు 100 స్టాల్స్ తో క్రాఫ్ట్ బజార్ ఏర్పాటు చేయనున్నాం. తద్వారా పర్యాటకులకు స్థానిక కళలు, హస్తకళలు, సాంప్రదాయ వంటకాలు, సంగీతంతోపాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపేలా మరుపురాని వినోదం అందించనున్నారు

హ్యాంగింగ్ గార్డెన్స్:

వివిధ రకాల వృక్ష జాతులను ప్రదర్శించే కడియం నర్సరీల నుంచి ప్రేరణ పొంది హ్యాంగింగ్ గార్డెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్టు పర్యాటక మంత్రి దుర్గేష్ అన్నారు. తద్వారా సందర్శకులు బొటానికల్ నైపుణ్యాలను అన్వేషించడంతోపాటు ఉద్యానవనాల పెంపకం గురించి తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుంది. అంతేగాక ప్రకృతితో పర్యాటకులు మమేకం అవుతారు.

హోలోగ్రామ్ సాంకేతికతను ఉపయోగించి వన్యప్రాణులను ప్రదర్శించే విధంగా హోలోగ్రామ్ జూను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల వందల జంతుజాతులను వర్చువల్ విధానంలో చూసేలా, సంభాషించేలా అనుభూతిని అందిస్తుంది. జీవుల పరిణామ క్రమం, జంతువులు సజీవంగా ఉన్నట్లు ప్రతిబింబించేలా జూ ఏర్పాటు కానుంది.

టైమ్ ట్రావెల్:

సమయ ప్రయాణాన్ని అన్వేషించేలా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ-ఆధారిత థీమ్ ను సందర్శకులకు అందుబాటులోకి రానుంది. తద్వారా పర్యాటకులు భవిష్యత్ కాలాన్ని సందర్శించేలా, విభిన్న కాలాల్లో ప్రయాణం చేస్తున్నట్లు అనుభూతి కలిగించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

రైల్ మ్యూజియం:

సందర్శకులకు భారతీయ రైల్వే చరిత్రను తెలిపేలా రైల్ మ్యూజియం అందుబాటులోకి తీసుకురానున్నారు. తద్వారా రైల్వే ప్రాముఖ్యత, రైల్ ప్రయాణం, సాంకేతిక పురోగతితో రైల్వేలో వచ్చిన పురోగతి, సాంస్కృతిక చరిత్రను తెలుసుకోవచ్చును.

అక్వేరియం టన్నెల్:

అక్వేరియం టన్నెల్ ఏర్పాటు ద్వారా సందర్శకులు పారదర్శకంగా ఉండే టన్నెల్ గుండా ప్రయాణించి లైటింగ్, సౌండ్ తో కూడిన నిర్మలమైన వాతావరణంలో సముద్ర జీవనాన్ని అనుభూతి చెందేందుకు చర్యలు తీసుకోనున్నారు

థీమాటిక్ జోన్‌లకు ఆనుకుని సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అందులో ప్రధానంగా ప్రతి బఫర్ జోన్ లో 10 స్టాల్స్ తో ఉండేలా 5 ప్రత్యేకమైన ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్థానికంగా ప్రఖ్యాతి పొందిన వంటకాలతో పాటు అంతర్జాతీయ వంటకాలు అందుబాటులో ఉంచుతారు. పర్యాటకులు విశ్రాంతి తీసుకునేలా సీటింగ్ ప్రాంతాలు, రెస్ట్ రూమ్ లతోపాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నారు

కుటుంబంతో, స్నేహితులతో సరదాగా గడిపేలా టాయ్ ట్రైన్ సర్వీస్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు

సందర్శకులకు చిరకాలం గుర్తుండేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా ఫోటోలు దిగేందుకు ఆసక్తి ఉండే వారికి జ్ఞాపకాలను పదిలం చేసుకునేందుకు ఉపయోగపడనున్నాయి.

అధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి:

? హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ అనుసంధానం

? పుష్కర్ ఘాట్ ను గోదావరి హారతికి, పవిత్ర స్నానాలకు ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు కేవలం స్నానాలు చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అక్కడ ఎలాంటి అధ్యాత్మిక వాతావరణం లేదు. అఖండ గోదావరి ప్రాజెక్టు అమలు చేసిన అనంతరం ప్రపంచ స్థాయి వసతులు కల్పించి అధ్యాత్మిక వాతావరణం కల్పిస్తాం అంటుంది కూటమి ప్రభుత్వం. ఏడాది పొడవునా యాత్రికులు పుష్కర్ ఘాట్ లో స్నానమాచరించేలా ఏర్పాట్లు చేస్తారు.గోదావరి నది వెంట ఘాట్ లకు వెళ్లేలా బ్రిడ్జి లంక వద్ద బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తారు.

టూరిజం స్పాట్ గా కడియం నర్సరీ:

? భారతదేశపు అతి పెద్ద నర్సరీలో ఒకటైన కడియం నర్సరీకి గోదావరి కాలువ వంటి చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలకు పూర్వ వైభవం తేవాలని భావిస్తున్నారు

? అరుదైన మొక్కలు దొరికే ప్రదేశంగా, పూల తోటలకు ప్రసిద్ధిగాంచిన కడియం నర్సరీకి అందమైన ముఖ ద్వారం, అంతర్గత రోడ్లు, అదనపు హంగులు జోడించి భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

? ప్రాంతీయ పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కడియంలో బోటింగ్‌తోపాటు బండ్ అభివృద్ధి చేయనున్నారు. కడియపులంక, పొట్టిలంక, చుట్టుపక్కల నర్సరీల చుట్టూ పర్యావరణ అనుకూల పర్యాటక సౌకర్యాలను అభివృద్ధి చేయనున్నారు? రాష్ట్ర పర్యాటక శాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో పెరుగుతున్న పర్యాటకుల డిమాండ్ లను తీర్చి ఆర్థికంగా వృద్ధిని చేకూర్చే లక్ష్యంతో రాజమహేంద్రవరాన్ని ప్రాంతీయ పర్యాటక కేంద్రంగా, ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ గా ప్రమోట్ చేయాలనేది కూటమి ఆలోచన.

గోదావరి కాలువ అభివృద్ధి

భారతదేశంలో రెండో పొడవైన నదిగా పేరుగాంచడంతోపాటు రాజమహేంద్రవరానికి జీవనాడి అయిన గోదావరి కాలువను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నారుగోదావరి చుట్టు ప్రక్కల పర్యాటకులు ఆహ్లాదంగా సేదతీరేలా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఆస్వాదించేలా, కాలువలో పడవపై షికారు చేసే విధంగా తీర్చిదిద్దనున్నట్టు కందుల దుర్గేష్ తెలిపారు.

సమిశ్రగూడెం గోదావరి కాలువ:

నిడదవోలు మండలంలో సుందరమైన అందాలకు ప్రసిద్ధి చెంది అనేక ప్రాంతాలను కలిపేలా 23 కి.మీల పొడవైన సమిశ్రగూడెం గోదావరి కాలువను అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పునరాభివృద్ధి చేయనున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా 3.12 మైళ్ల మేర సుందరంగా తీర్చిదిద్దనున్నారు టూరిజం సర్క్యూట్ లో భాగంగా గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే ఈ ప్రాంతంలో స్థానికంగా వినోదాన్ని అందించే సౌకర్యాలు, ఫుడ్ కోర్టు, సేద తీరేలా విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి పర్యాటక కళ తీసుకురానున్నారు తద్వారా పర్యాటకులు గ్రామీణ సంస్కృతిని, సాంప్రదాయ పండుగలు, ప్రకృతి సౌందర్యాన్ని అన్వేషించవచ్చు. ఈ ప్రోత్సాహంతో స్థానికంగా ఆర్థిక వృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నట్టు మంత్రి అన్నారు.

పర్యాటక కేంద్రంగా నిడదవోలు:

విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలు, ఆకట్టుకునే ముఖ ద్వారం, ఎత్తైన రాజగోపురంతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కోట సత్తెమ్మ దేవాలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నారు. ఆలయ రాజగోపురం ఆధునికీకరించనున్నారు.ఏటా రూ.2 కోట్ల ఆదాయం, పుష్కలంగా భూమి లభ్యత ఉన్న కోటసత్తెమ్మ ఆలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా కాలువ కట్టతోపాటు బోటింగ్ ఏర్పాటు చేసి మరింత అందంగా తీర్చిదిద్దనున్నారు లక్షలా మంది భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచి శంఖు చక్ర గధ అభయ హస్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయం భూవిగ్రహంతో అలరారుతున్న త్రిశక్తి స్వరూపిణి కోట సత్తెమ్మ తల్లి ఆలయంలో ఆధ్యాత్మికతను మెరుగుపరిచేందుకు ఆలయ ఆవరణాన్ని అభివృద్ధి చేసి ఆలయంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనున్నామనీ.. సాంస్కృతిక ప్రదేశంగా తీర్చిదిద్ది దూరప్రాంత యాత్రికులను సైతం ఆకర్షించి పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామనీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

ఉపాధి అవకాశాల పెంపు

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ వంతెన, బ్రిడ్జ్ లంక ద్వీపం, పుష్కర్ ఘాట్ మరియు రివర్ ఫ్రంట్ ద్వారా నిర్వహణ, ఆతిథ్యం, విద్య మరియు సాంస్కృతిక రంగాలలో దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 3200 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయనీ. జీవనోపాధి కలగనుందనీకందుల దుర్గేష్ అన్నారు.ప్రధానంగా టూరిస్ట్ గైడ్ లు, పూజారులు, స్పా థెరపిస్ట్, ఈవెంట్ కోఆర్డినేటర్లు తదితర ఉద్యోగాల కల్పన జరిగిస్థానికంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందని భావిస్తున్నట్టు తెలిపారు.

## కరాచీ టూ ఇండియా...వయా దుబాయ్...

ముంబై, జూన్ 27, (న్యూస్ పల్స్) పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్డ్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు "ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్" అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి.ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవిఅయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. "రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను జంఇ-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది.దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. "ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

## పాత సామాన్ల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం



వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డులో ఉన్న పాత సామాన్లు గోదాం లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ కమ్మేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపు చేసే ప్రయత్నం చేసారు.

## పార్టీపై బిగిస్తున్న రేవంత్ పట్టు



హైదరాబాద్, జూన్ 27, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రమంగా పార్టీపైన పట్టుబిగించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ కు ఎవరూ శత్రువులుండరు. ఆ పార్టీ నేతలే. ఇది ఇప్పుడు మొదలయింది కాదు. దేశంలో ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా లేకపోయినా పైకి పార్టీ లేచే కొద్దీ కిందకు లాగే వాళ్లు ఎక్కువ మంది ఉంటారు. అందుకే చాలా మంది చాలా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ప్రత్యర్థి పార్టీల నేతల కంటే సొంత పార్టీ నేతలకే ఎక్కువ భయపడుతుంటారు. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది తమ కారణంగానే నని భావించి తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటారు. ఎమ్మెల్యే టిక్కెట్ రాకపోతే.. ఎమ్మెల్సీని అడుగుతారు. అదిఇస్తే మంత్రి పదవి సంగతేంటని ప్రశ్నిస్తారు. కుటుంబంలో ఒకరికి టిక్కెట్ ఇచ్చి మంత్రిపదవిని ఇచ్చినా మిగిలిన కుటుంబ సభ్యుల మాటేంటని నిలదీస్తారు. ఇక ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయని వారు, వారి వల్ల ఒక్క ఓటు కూడా కాంగ్రెస్ గుర్తుపై వేయించలేని వారు సయితం తమకు పదవులకు కావాలని కోరతారు. కోరడమే కాదు గాంధీభవన్ లో కూర్చుని మరీ డిమాండ్ చేస్తారు. ఏకంగా మీడియా సమావేశం పెట్టి సొంత పార్టీ పైన, ప్రభుత్వంపైన విమర్శలు చేయడానికి కూడా వెనుకాడరు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ పాదయాత్రతో కాంగ్రెస్ సుదీర్ఘకాలం తర్వాత అధికారంలోకి వచ్చినా ఆ విజయం తమవల్లనేనంటూ డప్పాలుకొట్టుకున్న వారు అనేక మంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కూడా అసంతృప్తుల బెడద 2004 ముందు నుంచి ఆయన మరణించేంత వరకూ తప్పలేదు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండటంతో ఇప్పటి వరకూ పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోలేదు. ఆయన ఎక్కువగా పాలనపైనే ఫోకస్ పెట్టారు. మంత్రి వర్గ విస్తరణ కూడా పూర్తి కావడంతో పాటు స్థానికసంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. నియోజకవర్గ స్థాయి నేతలు కూడా మీసాలు మెలేస్తుండటం, సీనియర్ నేతలపైనా, మంత్రులపైనా విమర్శలు చేస్తుండటంతో రేవంత్ రెడ్డి పార్టీ అధినాయకత్వంతో మట్లాడి క్రమశిక్షణ కమిటిని నియమించుకున్నారు.క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా ఉన్న వారు సయితం తమ ఇలాకాలో సొంత పార్టీ నేతలను విమర్శలు చేయడం కొంత ఇబ్బందిగా మారింది. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న హెచ్చరికలు పెద్దగా పనిచేయడంలేదు కాంగ్రెస్ లో క్రమశిక్షణ కమిటీ అనేది ఒక బ్రహ్మపదార్థం. 1999లో ఒక ఇన్సిడెంట్ గురించి మాట్లాడుకుందాం. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్. కృష్ణా జిల్లా పర్యటనకు రోడ్డు మార్గాన బయలుదేరి వచ్చారు. జగ్గయ్య పేట అడ్డరోడ్డువద్ద సామినేని ఉదయభాను అనుచరులు మరొక కాంగ్రెస్ నేతను చితక బాదారు. ఆ నేత వైఎస్ కారులో ఉన్నా సరే కారు అద్దాలు బద్దలు కొట్టి బయటకు లాగి కొట్టారు. వెంటనే నందిగామలోని వసంత నాగేశ్వరరావు ఇంట్లో మీడియా సమావేశం పెట్టిన వైఎస్ సామినేని ఉదయభానును ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఆరు నెలలకు తిరక్కముందే జరిగిన ఎన్నికల్లో ఉదయ భానుకు టిక్కెట్ వచ్చింది. 1999లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. తనకు బాగా సన్నిహితుడైన నాగర్ కర్నూలు ఎంపీ మల్లురవిని క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ గా నియమించారు.ఈ కమిటీ బెదిరింపులకు కాంగ్రెస్ నేతలు తలొగ్గుతారా? తోకముడుస్తారా? అంటే నవ్వడం మినహా మరొక సమాధానం రాదు. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ అంటే కోరలు లేని పాము వంటిదని కార్యకర్తల నుంచి నేతల వరకూ అందరికీ తెలుసు. అందుకే ఇప్పుడు ఏర్పడిన క్రమశిక్షణ కమిటీ పార్టీ నేతలపై చర్యలు తీసుకుంటారని భావించడం అత్యాశే అవుతుంది. కొండా మురళిపైనో, మరొకరిపైనో వేటు వేసే ధైర్యం కాదు..కాదు... నిర్ణయం తీసుకునే హక్కు ఈ కమిటీకి లేదనే చెప్పాలి. అందుకే హస్తం పార్టీ అలా ఎప్పుడూ వెలిగిపోతుంది

## డీసీఎం ను ఢీకొట్టిన కారు ,ఒకరు మృతి

షాద్ నగర్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బై పాస్ రోడ్డు లోని హైద్రా బాద్ బెంగుళూరు జాతీయ రహదారిపై ఆగి ఉన్న డీసీఎం డ్రైవర్ ని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం కి చెందిన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా మరొకరుకి తీవ్ర గాయలు అయ్యాయి. సంఘటన స్థలంలో చూసిన దృశ్యం ప్రకారం జడ్చర్ల వైపు నుండి హైద్రాబాద్ వెళ్తున్న కారు ఆగి ఉన్న ఆటోను ఢీ కొడుతూ పక్కనే ఆగి ఉన్న డీసీఎం వైపు దూసుకెళ్లింది. డీసీఎం వెనుక నిలుచొని ఉన్న వ్యక్తి ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం కావడం తో పోలీసులు చేరుకుని ప్రమాదం జరిగిన వాహనాలను పక్కకు తప్పించి ట్రాఫిక్ ని పునరుద్ధరించారు.

# చిన్న పార్టీలకు కాలం చెల్లినట్టేనా

జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది. యూపీ, ఉత్తరాఖండ్ లో పర్యటించింది. అభిప్రాయాలు తెలుసుకుంది. ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది.

రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఓటు వేయాలనుకున్నప్పుడు జనం ఆలోచన ఎలా ఉండబోతోంది? 2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది.

అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది. ఆ తర్వాతే కథ మారుతుంది. అంటే 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. ఆ టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే 2034లో జమిలి వస్తే.. రెండేళ్లకే పదవీకాలం ముగిసిపోతుంది. అంటే 2032లో ఎలక్షన్ జరిగితే 2034లో డిజాల్వ్ కావాల్సిందే అన్న మాట. సో అక్కడ కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. ఇక 2033లో రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే అప్పుడు ఏం చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ గా మారుతోంది. ఆపద్ధర్మ సీఎంగా ప్రకటించి ఏడాది కొనసాగిస్తారా.. లేదంటే రాష్ట్రపతి పాలన విధిస్తారా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే ఏడాది వ్యవధిలోనే రెండుసార్లు ఎన్నికలు అంటే ఖర్చు భారమే. ఓటర్లకు కూడా ఇబ్బందికరమే. యూపీ, పంజాబ్, మణిపూర్, గోవా ఎన్నికలు. 2027లో గుజరాత్, హిమాచల్, ఉత్తరాఖండ్, యూపీ, పంజాబ్, మణిపూర్, గోవాలో ఎన్నికలు ఉన్నాయి.

వీటి టెన్యూర్ 2032లో ముగుస్తుంది. అంటే రెండేళ్ల కోసం మళ్లీ ఇక్కడ ఎలక్షన్ జరపాల్సి ఉంటుంది. ఇక 2028లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మిజోరాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. 2033 వరకు టెన్యూర్ ఉంటుంది. ఆ తర్వాత ఈ అసెంబ్లీ పదవీకాలాన్ని ఏడాది పాటు అంటే 2034లో జరగబోయే జమిలి ఎన్నికల వరకు పొడగించే అవకాశం ఉంటుంది. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని కంటిన్యూ చేసే ఛాన్స్ ఉంది. అసోం, కేరళ, తమిళనాడు, బెంగాల్ కు మూడేళ్ల పదవీకాలం దొరకనుంది. సో రాష్ట్రాల్లో పరిస్థితులు పూర్తిగా మారుతాయి. ఈవీఎంలు పెంచుకోవాల్సిన అవసరం. పార్లమెంటులో బిల్లును ఆమోదించడానికి విస్తృతమైన చర్చ అవసరం. రాజ్యాంగం, చట్టాలు, రూల్స్ అన్నీ ఒకే అయ్యాక అప్పుడు మరో సవాల్ మొదలవుతుంది. లాజిస్టిక్, ఆర్థిక సవాళ్లు ఎదురవుతాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల సంఖ్యను రెట్టింపు చేసుకోవాలి. అలాగే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయాలి. ఒకేసారి ఎన్నికలు జరిగితే కొత్త ఇంఓల కోసం ప్రతి 15 సంవత్సరాలకు 10 వేల కోట్లు అవసరమని ఇఅఎ అంచనా వేసింది.

జమిలి పోలింగ్ కోసం చాలా మ్యాన్ పవర్ అవసరం. ఎన్నికల ఫలితాలు ఆలస్యమయ్యే ఛాన్స్ ఉందన్న వాదన ఉంది. చిన్న చిన్న ఎలక్షన్లకే హింస కట్టడి చేయలేని పరిస్థితులు కొన్ని రాష్ట్రాలు, ప్రాంతాల్లో ఉంటున్నాయి. ఒకే పార్టీ ఆధిపత్యానికి దారితీస్తుందన్న భయాలు. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనను చాలా పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా ఇండియా కూటమిలోని పార్టీలు వద్దేవద్దంటున్నాయి. జమిలి బిల్లు రాజ్యాంగ విరుద్ధమంటోంది కాంగ్రెస్. ఈ ప్రతిపాదన దేశంలో ఒకే రాజకీయ పార్టీ ఆధిపత్యానికి దారితీస్తుందని, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని బలహీనపరుస్తుందని కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదన రాష్ట్రాల స్వయంప్రతిపత్తి, అలాగే ప్రాంతీయ సమస్యలు నిర్లక్ష్యానికి గురవుతాయని సమాజ్ వాదీ పార్టీ అంటోంది. అటు తృణమూల్ కాంగ్రెస్ కూడా జమిలి ఎన్నికలకు వ్యతిరేకమే అన్నది. రాష్ట్ర సమస్యలను డామినేట్ చేస్తాయన్న చర్చ. ఇది ప్రాంతీయ పార్టీలకు నష్టం కలిగిస్తుందని, జాతీయ సమస్యలు రాష్ట్ర స్థాయి సమస్యలన డామినేట్ చేస్తాయని వాదిస్తోంది. ఈ ప్రతిపాదన సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తుందనుకుంటున్నారు.

డీఎంకే కూడా జమిలి బిల్లును వ్యతిరేకించింది. ఇది రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, ప్రాంతీయ పార్టీలకు ప్రతికూలంగా ఉంటుందని వాదిస్తోంది.

జాతీయ పార్టీలు ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉంటుందన్న ఆందోళన డీఎంకేలో ఉంది. శివసేన ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే జఖ పార్టీ, ఆర్జేడీ కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. ప్రజాధనం ఆదా, ప్రభుత్వ ఖజానాకు మేలన్న కేంద్రం. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాధనం ఆదా అవుతుందని, ప్రభుత్వ ఖజానాకు మేలు జరుగుతుందంటున్నారు.

మాటి మాటికి ఓట్లు వేయాల్సిన పని జనానికి తప్పుతుందంటున్నారు. అలాగే ప్రజలు, ప్రభుత్వం, అధికారుల సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు. ఒక్కసారి ఎన్నికలు జరిగి ప్రజామోదంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే వారు. పాలసీ మేకింగ్ పై పూర్తిస్థాయి ఫోకస్ పెట్టేందుకు ఛాన్స్ ఉంటుందంటున్నారు. మాటిమాటికీ వచ్చే ఎన్నికల కోడ్ తో అభివృద్ధి పనులకు బ్రేక్ పడకుండా ఉంటుందంటున్నారు. అంతే కాదు.. ఒకేసారి ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక సంస్థలకు ఓటు వేయడం అంటే.. జనం కూడా ఆసక్తిగా పోలింగ్ కేంద్రాలకు వస్తారని దీంతో ఓట్ల శాతం పెరుగుతుందన్న లాజిక్స్ వినిపిస్తున్నారు. ఒకేసారి పోలింగ్ అంటే జనంలో ఆసక్తి. ఇక వేర్వేరుగా జరిగే పోలింగ్ తో బ్లాక్ మనీ పెరుగుతుందని, జమిలితో ఆ నల్లధనం ప్రవాహానికి చెక్ పడుతుందంటున్నారు. తక్కువ గ్యాప్ లో ఎన్నికలు జరుగుతుంటే.. దీర్ఘకాల లక్ష్యాలపై ప్రభుత్వాలు పని చేయవని, ఓటర్లను ఆకట్టుకునే తక్కువ ప్రయోజనాలు కల్పించే పనులు చేసేందుకే మొగ్గుచూపుతాయన్న వాదనను ఇంకొందరు వినిపిస్తున్నారు. కేంద్రపాలిత ప్రాంతాల బిల్లుకు ఉభయ సభల్లో సాధారణ మెజారిటీ అవసరం కాగా, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే లోక్‌సభ అలాగే రాజ్యసభ రెండింటిలోనూ మూడింట రెండొంతుల మంది సభ్యుల మద్దతు అవసరం. జమిలితో జవాబుదారీతనం తగ్గుతుందన్న వాదన. సో ఓవరాల్ గా చూస్తే.. చిన్న, ప్రాంతీయ పార్టీలు.. జాతీయ పార్టీలతో పోటీ పడలేవని దీనివల్ల వాటి రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందంటున్నారు. ఎన్నికలు తరచూ జరగడం వల్ల ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, కానీ జమిలి ఎన్నికల వల్ల ఈ జవాబుదారీతనం తగ్గుతుందని ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి. ప్రభుత్వాలు నడిపే పార్టీలకు భయం లేకుండా పోతుందంటున్నాయి. సో జమిలి బిల్లుపై ఏర్పాటైన జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి నేతృత్వంలోని 39 మంది సభ్యుల ప్యానెల్ రాబోయే రెండున్నరేళ్లలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వెళ్లి మరింతగా సంప్రదింపులు పూర్తి చేయబోతోంది. అంటే జమిలికి వ్యతిరేకంగా ఉన్న పార్టీలను ఒప్పించే లక్ష్యంతో ఉన్నారు.

# కమలంలో కాళేశ్వరం లొల్లి...



కరీంనగర్, జూన్ 27,తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు "ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు"గా, దీని రూపకల్పన, అమలు ఒక ఇంజినీరింగ్ అద్భుతమని బీఆర్ఎస్ చెబుతోంది. కానీ, ప్రతిపక్షాలు ఈ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అని, ప్రాజెక్టు నిర్మాణం అంతా లోపభూయిష్టంగా అభివర్ణిస్తున్నాయి. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలు ఆ పార్టీనే గందరగోళంలోకి నెడుతున్నాయి. ఈ ప్రాజెక్టుపై నేతల మాటల వల్ల అసలు ఈ ప్రాజెక్టుపై పార్టీ స్టాండ్ ఏంటన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కాళేశ్వరంకు అనుకూలమా, వ్యతిరేకమా అన్న చర్చ కమలం పార్టీలో నడుస్తోంది. అయితే, ఈ గందరగోళానికి తెరదించేందుకు కమలం పార్టీ సీనియర్ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే, ఈ గందరగోళానికి కారణం ఏంటి, ఆ తర్వాత డ్యామేజ్ కంట్రోల్‌కు నేతలు చేస్తున్న ప్రయత్నాలు ఏంటో ఈ కథనం పూర్తిగా చదివితే అర్థం అవుతుంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. బీఆర్ఎస్ హయాంలో తొలి ఆర్థిక మంత్రిగా కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఈటల రాజేందర్ ఈ కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ ముగిసిన నాటి నుండి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన చేసిన వ్యాఖ్యలు అటు పార్టీలోనూ, తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి. కాళేశ్వరం ప్రాజెక్టును ఆయన పూర్తిగా తప్పుబట్టకుండా కొన్ని అంశాలనే వ్యతిరేకిస్తూ మాట్లాడటం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ దశలో ఆయన గులాబీ పార్టీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నారు. ఆ అనుభవంతో ఈటల ప్రాజెక్టు ఉద్దేశం మంచిదే కానీ, నిర్మాణపరంగా లోపాలు జరిగాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తప్పు పట్టేది కాదని, గోదావరి నీళ్లను తెలంగాణకు మళ్లించడం మంచిదని చెప్పారు.అయితే, నిర్మాణం మాత్రం లోపభూయిష్టంగా జరిగిందని, అవినీతి చోటుచేసుకుందని, ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొన్ని పంపుహౌస్‌లు నీట మునిగాయని, ఇది సాంకేతిక లోపంగా ఈటల అభివర్ణించారు. అయితే, ప్రాజెక్టుపై ఆయనకు ఉన్న అవగాహన, రైతుల సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యాఖ్యలు చేశారని ఈటల మద్దతుదారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తాన్ని వ్యతిరేకిస్తే రైతుల వ్యతిరేకంగా తన వ్యాఖ్యలు మారే అవకాశం ఉందన్న ఆలోచనతో ఆయన జాగ్రత్తగా కాళేశ్వరంపై స్పందించారని చెబుతున్నారు.కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సహా ఇతర కీలక నేతలు మాత్రం తప్పుబడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కేసీఆర్ ఏటీఎం గా మారిందని, వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బండి సంజయ్ విమర్శిస్తున్నారు. ఇదో మోసపూరిత ప్రాజెక్టు అని, అడుగంటిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, దీనికి నికర జలాలు లేవని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్న కారణంగానే ప్రాజెక్టుకు సంబంధించిన పంపుహౌస్‌లు మునిగిపోయాయని బండి సంజయ్ చెప్పారు.ఈ అక్రమాలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, సీబీఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు శాపంగా ఆయన అభివర్ణించారు. ఇదే రీతిలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వంటి కీలక నేతలు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ అవినీతికి, పాలనా తీరుకు ఈ ప్రాజెక్టును చూపించే లక్ష్యంతో పనిచేస్తున్నారు.గత ప్రభుత్వంలో పని చేసిన సీనియర్ లీడర్ ఈటల రాజేందర్, ప్రస్తుతం బీజేపీలో కీలక నేత. ఈటల చెప్పినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు మంచిదే కానీ, నిర్మాణ లోపాలు, అవినీతి జరిగిందని చెప్పాలా, లేక ప్రాజెక్టు డిజైన్, రూపకల్పన అంతా తప్పని బండి సంజయ్ చెప్పిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవాలా అని కమలం నేతలు తలలు పట్టుకుంటున్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుపై పార్టీ స్టాండ్ ఏంటన్న చర్చ కమలం పార్టీలో జరుగుతోంది. బీజేపీలో ఉంటే బీజేపీ స్టాండ్ మాట్లాడాలి తప్ప, వ్యక్తిగతం అంటూ ఏం ఉండదని బండి సంజయ్ నర్మగర్భంగా ఈటలను టార్గెట్ చేస్తూ మాట్లాడారన్న చర్చ పార్టీలో సాగుతోంది.తాము కేంద్ర మంత్రులు అయినా, పార్టీ అధ్యక్షులైనా తమ స్టాండ్ ఏదీ మారదని, కాళేశ్వరంపై మోదీ చెప్పిన స్టాండే తమదని బండి చెప్పడం ఈటల వ్యాఖ్యలను ఖండించడమేనని చెబుతున్నారు. అయితే, దీనిపై ఈటల నేరుగా స్పందించకపోయినా ప్రాజెక్టు ఉద్దేశం మంచిదే అయినా, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, అవినీతి జరిగిందని తన వైఖరిని సమర్థించుకున్నారుఅయితే, ఈటల, బండి సంజయ్ వ్యాఖ్యలతో బీజేపీలో కొంత గందరగోళం ఏర్పడింది. అయితే, బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలు డ్యామేజ్ కంట్రోల్‌కు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈటల వ్యాఖ్యలు చేసిన వెంటనే బండి సంజయ్ పార్టీ స్టాండ్ ఇదేనంటూ చెబుతూ, ప్రధాని మోదీ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎం గా మారిందన్న వ్యాఖ్యలను గుర్తు చేశారు. మోదీ చెప్పిన మాటే పార్టీ లైన్ అని గందరగోళానికి తెరవేసే ప్రయత్నం చేశారు. అయితే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నేరుగా స్పందించకపోయినా కాళేశ్వరం రాష్ట్రానికి నష్టం జరిగిందని పలు సందర్భాల్లో పార్టీ వైఖరిని వెల్లడించారు. పార్టీలో ఒకే స్వరం ఉండాలన్న ఉద్దేశంతో బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థించినట్లు కమలం నేతలు చెబుతున్నారు.కమలం నేతల భిన్న వైఖరులు ఇదే రీతిలో చాలా విషయాల్లో బయటపడింది. దీంతో అటు పార్టీ క్యాడర్‌తో పాటు ప్రజల్లో కూడా బీజేపీ స్టాండ్ ఏంటన్న చర్చకు దారితీసిన సందర్భాలు చాలా ఉన్నాయి. అయితే, పార్టీ నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడకుండా, పార్టీ నిర్ణయాల మేరకే మాట్లాడాలన్న సంకేతాలను అధిష్టానం త్వరలోనే గట్టిగా పంపే అవకాశం ఉందని ఆ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు.

## సైకిల్ యాత్రికుడి భారతదేశ యాత్ర గుంటూరులో ప్రవేశం....

## కడప నుంచి కాశ్మీర్ దాకా సైకిల్ యాత్ర దిగ్విజయంగా జరగాలి...

అమరావతి: పచ్చని భూమిని కాపాడుకుంటూ చెట్లని చిన్ననాటి నుంచే నాటుతూ వాతావరణం లో కాలుష్యాన్ని నిర్మూలించాలని కడప జిల్లాకు చెందిన కోటా కార్తీక్ అనే డిగ్రీ చదివే విద్యార్థి మరియు సైకిల్ పై భారతదేశ యాత్రలో భాగంగా గుంటూరు వచ్చారు. సేవ్ ఎర్త్ సేవ్ ట్రీస్ భూమిని కాపాడుకుందాం - చెట్లని నాటుదాం అనే కార్యక్రమం స్ఫూర్తితో దారిలో చెట్లు నాటుతూ కాలుష్య రహిత భారతదేశం నిర్మాణం జరగాలని ఆయన కాంక్షిస్తూ దేశ పర్యటనలో భాగంగా గుంటూరు వచ్చిన సందర్భంలో తెదేపా నేత, బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ ని కలిశారు. బ్రాహ్మణ చైతన్య వేదిక, చాణిక్య ఫ్రెండ్ సర్కిల్ వారు సైకిల్ యాత్రకు సంఘీభావం తెలియజేశారు. అతనికి భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఆయన్ను గుంటూరు నుంచి సిరిపురపు శ్రీధర్ జెండా ఊపి అతని యాత్రను తిరిగి ప్రారంభం చేశారు. సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నేటి యువతకు కార్తీక్ స్ఫూర్తిగా నిలవాలని చిన్న వయసులోనే భూమిని కాపాడటం చెట్లను నాటాలి కాలుష్యాన్ని తగ్గించాలి అనే ఉద్దేశం యువకుల్లా రావడం అభినందన్న దగ్గ విషయమని, నేటి యువకులు చదువులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలతో పాటు భూమ్మీద సామాజిక సమతుల్యత ఎలా చేయాలి అనేది కూడా గ్రహించాలని , ఈ యువకునికి సోషల్ మీడియాలో దాదాపు రెండు లక్షల మంది ఫాలోయర్స్ ఉన్నారని, ఈ యువకుడు కడప నుంచి కాశ్మీర్ వరకు జరిపే ప్రయాణం దిగ్విజయంగా జరగాలని ప్రతి గ్రామం పట్టణం నగరాల్లో ఈ యువకుడికి సంఘీభావం తెలియజేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుమూరు ఫణి, ఎండపల్లి శబరి, ఫణి, నాగరాజు, వడ్లమూడి రాజా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ లో అదిగో పులి

అదిలాబాద్, జూన్ 27,ఆదిలాబాద్ జిల్లా బోథ్ అడవుల్లో పెద్దపులి మరోసారి ప్రవేశించింది. తాజాగా బోథ్ మండలంలోని నారాయణ్ పూర్, రఘునాథ్ పూర్ అటవీ ప్రాంతంలో అటవి ప్రాంతంలో అమర్చిన కెమెరాలలో పెద్దపులి కదలికలు కనిపించాయి. రుతుపవనాల రాకతో తోడు వెతుక్కుంటూ మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి కవ్వాల్ అభయారణ్యానికి పులులు వస్తున్నాయి. భీంపూర్, డెడ్రా, తలమడుగు, ఘన్‌పూర్, నిగిని, మర్లపెల్లి అడవుల మీదుగా బోథ్, సారంగపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో పెద్దపులి ప్రవేశించినట్లు అధికారులు భావిస్తున్నారు.తాజాగా బోథ్, సారంగాపూర్ మండలాల సరిహద్దు అటవీ ప్రాంతంలో అమర్చిన కెమెరాలలో పులి కదలికలు గుర్తించినట్లు బోథ్ అటవీ రేంజ్ అధికారి ప్రణయ్ తెలిపారు. ఈ విషయమై బోథ్ అటవీ రేంజ్ అధికారి ప్రణయ్ ను జీవిజూ దేశం ఫోన్ ద్వారా వివరణ కోరగా.. ఆయన పలు విషయాలు వెల్లడించారు. పులి సంచారం వస్తవేమేనన్నారు. అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలో పులి సంచరిస్తున్నట్లు కనిపించిందన్నారు. అటవీ ప్రాంతంలో మూడు రోజులుగా పులి సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం పులి అడవిలోనే సంచరిస్తుందని,జనసంచారం ఉండే ప్రాంతాలకు రావడం లేదని కాబట్టి అటవీ సమీప గ్రామాలలో ఉండే జనాలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కానీ అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో అడవిలోకి వెళ్ళకూడదని హెచ్చరిస్తున్నారు అటవీ అధికారులు.బోథ్ మండలానికి దక్షిణాన ఉన్న అటవి ప్రాంతం 1,600 హెక్టార్లలో దట్టంగా విస్తరించి ఉంది. పులి ఆహారానికి సరిపడా సాధు జంతువులు అడవిలో సమృద్ధిగా ఉండడంతో ప్రస్తుతం బోథ్ అటవీ ప్రాంతం పులి నివాసానికి ఆమోదయోగ్యంగా ఉంది. దీంతో ఎలాంటి ఆటంకాలు కలగకపోతే మరి కొన్ని రోజుల పాటు పులి బోథ్ అడవుల్లోనే సంచరించే అవకాశం ఉంది.

గడిచిన సంవత్సర కాలంలో బోథ్ అడవుల్లో పులి సంచారం ఇది రెండోసారి. గత సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాలాలో బోథ్ అటవీ ప్రాంతంలో కొన్ని రోజుల పాటు తిరిగిన జానీ పెద్దపులి తర్వాత సారంగాపూర్, భైంసా అటవీ ప్రాంతంలో సంచరించి చివరికి కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశంచింది. అక్కడ నుంచి ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ మీదుగా మహారాష్ట్రలో ప్రవేశించి మళ్ళీ కాగజ్ నగర్ కారిడార్‌లో ప్రవేశించింది. సాధారణంగా కేవలం తోడు కోసం మాత్రమే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పులులు వలస వెళ్తాయి. తిప్పేశ్వర్ అభయారణ్యంలో ఉండే పులులు తోడు కోసం కవ్వాల్ అభయారణ్యానికి వలస వెళ్లడం సాధారణమే. తిప్పేశ్వర్ నుంచి కవ్వాల్‌కు వెళ్లడానికి పులులు పెన్ గంగా నదిని దాటి జిల్లాలోని భీంపూర్, తాంసీ, తలమడుగు మీదుగా బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా అడవులలో ప్రవేశిస్తాయి. అక్కడి నుంచి బోథ్, మహారాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతం గుండా నిగిని, మర్లపెల్లి అడవుల్లో వస్తాయి. ఆపై బోథ్, సారంగాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో ప్రవేశించి అక్కడి నుంచి సారంగపూర్, మామడ అడవిగుండా ప్రయాణిస్తాయి. అలా కవ్వాల్ అభయారణ్యానికి చేరుకోవడం సహజంగా జరుగుతోంది. ప్రతి ఏడాది ఈ మార్గంగుండానే పులులు కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తు ఉంటాయి.ప్రతి ఏడాది తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులులు ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నా అటవీ శాఖ నుంచి కనీస స్పందన ఎందుకు ఉండడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నాయి. గత దశబ్ధ కాలంలో ప్రతి ఏడాది పులులు వస్తున్నప్పటికి జాతీయ రహదారి దాటి మామడ అటవీ ప్రాంతంలో పులులు ప్రవేశించిన దాఖలాలు లేవు. గత ఏడాది ఎట్టకేలకు పులులు కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశించిన అక్కడ పులి ఎక్కువ రోజులు ఉండలేకపోయింది. తోడే లక్ష్యంగా వలస వస్తున్న పులుల కోసం ఆడ పులులను కవ్వాల్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో తీసుకుని వస్తే వలస వస్తున్న పులులు ఆగుతాయి. దీంతో కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులుల ఆవాసం మొదలై పులుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అయినా అటవీశాఖ ఆవైపు ఎందుకు ఆలోచించడం లేదనేది చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుతం బోథ్ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పెద్దపులి కవ్వాల్ అటవీ ప్రాంతంలోకి చేరి అక్కడే ఉండిపోయేలా చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## కరీంనగర్ లో ఊయల కార్యక్రమం.

కరీంనగర్, జూన్ 27, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి బ్రెయిన్ చైల్డ్‌గా.. చిన్నారుల కోసం ప్రారంభమైన ఆ పథకమే ఊయల. కరీంనగర్ మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఈ ఊయల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు అధికారులు. ఎవరైనా అనాథలుగా దొరికినా.. తమకు పిల్లలు వద్దనుకున్నా వారు పిల్లలను తీసుకొచ్చి ఈ ఊయలలో వేయొచ్చని తెలిపారు. అలా వదిలి వెళ్లిన చిన్నారుల బాగోగులు, కావాల్సిన వైద్య సదుపాయం అందించి, చైల్డ్ హోం ద్వారా చూసేలా ఊయల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం ఓ మూడేళ్ల వికలాంగురాలైన అమ్మాయిని మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఊయలలో వదిలివెళ్లారు. ఊయల కార్యక్రమం ప్రారంభం అయ్యాక ఇదే మొదటి కేసు. పురిటిలోని పిల్లలను మాత్రమే ఉద్దేశించిన ఊయలలో మూడేళ్ల అమ్మాయిని వదిలేసినా అధికారులు అదే ట్రీట్మెంట్ ఇచ్చి ఆమెకు చైల్డ్ హోంలో ఉంచేలా ప్రయత్నం చేస్తున్నారు. ఆలా వేసిన పిల్లల బాగోగులను అధికారులే చూసుకుంటున్నారు. పెరిగిన తరువాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత ఇస్తున్నారు.ఎవరికెవరు ఈ లోకంలో ఎవరికి ఎరుక అన్నట్టు.. ఏ తల్లిదండ్రులు కన్నారో తెలియకుండానే.. తల్లి పాలకు కూడా నోచుకోని పసిబిడ్డలకు జీవితాన్నిచ్చే ఈ ఊయల ఇప్పుడు అందరి మన్ననలందుకుంటోంది. అంతే కాకుండా ఎంతో మంది చిన్నారులను అనాదలు కాకుండా కాపాడుతూ.. పునర్జన్మనిస్తుంది.

## తెల్లవారుజాము వరకు కొనసాగిన ఏసీబీ దాడులు

రంగారెడ్డి ఉప్పల్ రవాణా శాఖ కార్యాలయం లో శుక్రవారం తెల్లవారుజామున 1 గంట వరకు ఏసీబీ అధికారులు దాడులు కొనసాగాయి. ఉప్పల్ రవాణా శాఖ లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పై పలు అవినీతి ఆరోపణలు ఏసీబీ కార్యాలయానికి వచ్చాయి. దాంతో ఉన్నత అధికారుల అదేశాల మేరకు దాడులు నిర్వహించారు. ఏడుగురు ఎజెంట్స్ ను పట్టుకున్నారు. అధికారులను చూసి గోడ దూకి పారిపోతున్న ముగ్గురుని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 6 వేలకు పైగా నగదు, 20 రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ వారి డిజిటల్ లావాదేవిలను అధికారులు పరిశీలిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు కొనసాగుతోంది. డీఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులో పేర్కొన్న అధికారుల పై నిఘా పెట్టామని వెల్లడించారు. దాదాపుగా పదిమందికి పైగా రవాణా అధికారులు ఉద్యోగుల ఫోన్లను ఏసీబీ స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# బనకచర్ల ప్రాజెక్ట్ పై రాజకీయ యుద్ధం

మహబూబ్ నగర్, జూన్ 27, తెలంగాణలో బనకచర్లపై పొలిటికల్ ఫైట్ ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ రగడ పీక్స్‌కు చేరుకుంది. రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాము ఈ అంశాన్ని లేవనెత్తే వరకు అసలు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదని కారు పార్టీ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తోంది.ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మరింతగా తప్పుబడుతోంది. చర్చల అంశాన్ని చూపించి కాంగ్రెస్‌ని ఇరుకునపెట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ఏపీతో చర్చలు జరపడం సరికాదని.. ముందు అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేస్తోంది.

అయితే ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. గోదావరి ? బనకచర్ల ప్రాజెక్టు మీద అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళు_న్నాయని చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు.మరోవైపు గోదావరి?బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 30న బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్న ఉత్తమ్.. గతంలో బీఆర్ఎస్ ఈ ప్రాజెక్ట్‌కు ఎలా సహకరించిందో వివరిస్తామన్నారు. గతంలో ప్రగతిభవన్ వేదికగా ప్రాజెక్టు డిజైన్ అయిందన్నారు.ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ రెండూ బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో రాజకీయంగా ఎత్తుకుపైఎత్తు వేస్తుండటంతో.. రాబోయే రోజుల్లో ఇది అంశంపై మరింత రగడ ఖాయమనే చర్చ జరుగుతోంది.జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. గొడవలు పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనం టున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు.బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవు తాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6,7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు.ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంద న్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్. ఇప్పటి వరకు రూ.98వేల 902 కోట్ల బిల్లులు చెల్లించామని.. ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

# విజయమ్మ ఫోన్ ట్యాపింగ్

హైదరాబాద్, జూన్ 27,తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 1000 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. అందులో జగన్ తల్లి విజయమ్మ ఫోన్ కూడా ట్యాప్ అయినట్టు తెలుస్తోంది. అదే నిజమైతే జగన్ మెడకు మరో ఉచ్చు చిక్కుకోవడం ఖాయమని అంటున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. తొలుత తెలంగాణకే పరిమితమైన ఈ ట్యాపింగ్ ఇష్యూ.. ఇప్పుడు ఏపీనీ తాకింది. రాజకీయ నేతలతోపాటు వ్యాపారవేత్తలు, జడ్జిలు, సినీ ప్రముఖులు, మీడియా (యజమానులు, జర్నలిస్టుల) ఫోన్లు ట్యాపింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మాజీ సీఎం జగన్ తల్లి విజయమ్మ పేరు బలంగా వినిపించింది. ఆమె ఫోన్ ట్యాప్ అయినట్టు అధికారులు గుర్తించారు. వైఎస్ షర్మిల ఫోన్‌తోపాటు విజయమ్మ ఫోన్ ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధికారవర్గాలు దాదాపుగా ధృవీకరించినట్టు తెలుస్తోంది. తెలంగాణలో అధికారం పోయిన తర్వాత ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ధ్వంసం చేశారట అప్పటి అధికారులు. కేవలం దర్యాప్తు అధికారుల వద్ద కేవలం 2023 ఏడాది నవంబర్ నెలకు సంబంధించిన ఆధారాలు మాత్రమే ఉన్నాయి. ఆ జాబితాలో దాదాపు 650 మంది ప్రముఖులు ఉన్నారు. హైకోర్టుకి చెందిన నలుగురు జడ్జీలతోపాటు రాజకీయ నేతలు ఉన్నారు. అధికారుల వద్దనున్న సమాచారం ఆధారంగా వారిని పిలిచి స్టేట్‌మెంట్ తీసుకుంటున్నారు. ఈ లెక్కన వారిని సాక్షులుగా మాత్రమే విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు సిట్ టీమ్‌కు సహకరించలేదని తెలుస్తోంది. వీరికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నట్లు ఎస్ఐబీ టీమ్ .. ఓ నివేదికను రివ్యూ కమిటీకి పంపిందట. ఆ కమిటీ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు అధికారుల విచారణలో తేలింది. అందులో భాగంగానే సాక్షుల స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు. ట్యాపింగ్ సమయంలో ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. అందులో భాగంగానే టీడీపీ కీలక నేతలు, షర్మిల, విజయమ్మ ఫోన్లు సైతం ట్యాప్ అయినట్టు తెలుస్తోంది. షర్మిల, విజయమ్మ ఎవరితో మాట్లాడుతున్నారు? అనే విషయాలను వైసీపీ కీలక నేత ద్వారా ఏపీ ప్రభుత్వ పెద్దలకు సమాచారం వెళ్లినట్టు సిట్ గుర్తించింది. ఈ క్రమంలో ఏపీకి చెందిన నేతల స్టేట్‌మెంట్లను రికార్డు చేయాలని భావిస్తోందట సిట్. షర్మిల ఫోన్ దాదాపు 45 రోజులు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. జగన్-షర్మిలకు గ్యాప్ సమయంలో కూతురు వైపు విజయమ్మ మొగ్గుచూపారు. మొత్తానికి తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌లో జగన్ కూడా ఇరుక్కుపోయినట్టు కనిపిస్తున్నారు. రేపటి రోజున ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

# జగన్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు



గుంటూరు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కారును రవాణా శాఖా అధికారులు తనిఖీ చేసారు. రెంటపాళ్ల పర్యటన సందర్భంగా జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. సింగయ్య మృతి పై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసులు జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని జిల్లా పోలీసు కార్యాలయం లో ఉంచారు. ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్ రవాణా శాఖ అధికారులు తనిఖీ చేసారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి.

## జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సులు యధావిధిగా నడుస్తాయి

### ప్రజలు, భక్తులు ఆందోళన చెందవద్దు

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



బ్రహ్మంగారిమఠం వైయస్సార్ కడప జిల్లా కాశీనాయన మండలం లోని కాశీనాయన జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు యధావిధి గా నడుస్తున్నాయని కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఏపీఎస్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి క్షేత్రానికి యధావిధిగా బస్సులు నడుస్తాయని ప్రయాణికులు భక్తులు స్థానిక ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం ఏమాత్రం లేదన్నారు ప్రజలకు అసౌకర్యం కలగకుండా అటవీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు ఆర్టీసీ బస్సులను జ్యోతి క్షేత్రానికి తిరిగి ప్రారంభించేందుకు రవాణా శాఖ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారు దీంతో కాశీనాయన జ్యోతి క్షేత్రానికి వెళ్లే భక్తులతో పాటు ప్రయాణికులు కాసినాయన కలసపాడు పోరుమామిళ్ల బి కోడూరు బద్వేలు బ్రహ్మంగారిమఠం మైదుకూరు తదితర మండలాల కు చెందిన ప్రజలతోపాటు ప్రకాశం నెల్లూరు కర్నూలు అనంతపురం జిల్లాల ప్రజలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి ధన్యవాదాలు తెలపడంతో పాటు తమ తమ ఆనందాలను వ్యక్తం చేస్తున్నారు జ్యోతి క్షేత్రంలో ఆగిన పనుల విషయంలో కూడా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు జిల్లా సర్వోన్నతాధికారి అయిన కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ చూపి ఆ పనులను పూర్తి చేసేందుకు కూడా కృషి చేయాలని వారు కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నారుప్రయాణికులు ఆందోళన చెందవలసిన అవసరం లేదుప్రజలకు అసౌకర్యం కలగకుండా అటవీ శాఖ అధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్ఆర్టీసీ బస్సులు తిరిగి ప్రారంభించేందుకు రవాణా శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసి

# ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది హరీష్ రావు



మాజీ మంత్రి హరీష్ రావుని పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి మమ్మల్ని మోసం చేశారు"

అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

తమ సమస్యలను బీఆర్ఎస్ ముందుండి పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో హరీష్ రావు గారు మాట్లాడుతూ:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలే.ఎన్నికల ముందు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామన్న హామీ ఇచ్చి మోసం చేశారు.కానీ ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాటా మాట్లాడడం లేదు.ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు.ఆటో కార్మికుల కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం రేవంత్ రెడ్డికి అలువాటుగా మారింది.అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన ప్రశ్నించినది బీఆర్ఎస్.కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ఆటో కార్మికులకు కేసీఆర్ గారు అండగా ఉంటారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలి. రెండేళ్లుగా ఒక్కో కార్మికుడికి బాకీ పడ్డ రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

# కదలని బొమ్మకు "కవిత"లు చెప్పినా దండగే..!

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు**

**తీహార్ జైలులో చిప్ప కూడు తిన్నా ఇంకా తెలుసుకోలేదా..?**

**కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ టీడీపీ పాఠాలతో పైకొచ్చిన వారే**

**చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు ఉందా..?**

**కవిత వ్యాఖ్యలపై "బక్కని" ఆగ్రహం**

**కుంభకోణాల కుటుంబానికి అంతకన్నా ఏం తెలుస్తుంది**

**బిర్యాని, రొయ్యల పులుసుల గురించి కవిత మాట్లాడితే ఏం లాభం..?**

**కవిత బిర్యాని స్టోరీపై నిప్పులు చెరిగిన "బక్కని"**

భారత దేశంలో ఒక పరిపాలనా దక్షులడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే సభ్యులు బక్కని నర్సింలు విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై బక్కని నర్సింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని బక్కని కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతోపాటు అదేవిధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. "కదలని బొమ్మకు కవితలు చెప్పినా .. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రూడీ అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసిఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని బక్కని ప్రశ్నించారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

# జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో కడప జిల్లాక్రీడాకారులకు పథకాలు




బ్రహ్మం గారి మఠం జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు తృతీయ స్థానం సాధించారు ఈ పోటీలు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లోని ప్రేమనంద ఆశ్రమంలో జరిగిన జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు మంచి ప్రతిభ ను చూపి తృతీయ ఓవరాల్ ఛాంపియన్గా నిలిచినదని నిర్వాహకులు తెలిపారు ఈ పోటీలకు న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు క్రీడాకారులు.మూడు బంగారు పతకాలు ఆరు రజత పతకాలు 14 కాంస్య పతకాలు సాధించి నట్లు తెలిపారు ఈ పతకాలు సాధించిన క్రీడాకారులకు అసోసియేషన్ ప్రెసిడెంట్ అచ్యుతరెడ్డి గారు సెక్రెటరీ వేణుగోపాల్ గారు వైస్ ప్రెసిడెంట్ నాయబ్ రసూల్ గారు అభినందించారు.



కడప జిల్లాకు చెందిన క్రీడాకారులు మంచి ప్రతిభ చూసి ఐదు మంది జాతీయ స్థాయిలో పతకాలు సాధించినారు పోరుమామిళ్ళకు చెందిన లోక్సన రజత పథకం మరియు చరణ్ కాంస్య పతకం సాధించినారు ప్రొద్దుటూరు కు చెందిన క్రీడాకారులు ఫాతిమా కాంస్య పతకం అల్యోంక రెడ్డి కాంస్య పతకం మరియు హుస్సేన్ కాంస్య పతకం సాధించినారు పతకాలు సాధించినారు క్రీడాకారులకు కడప జిల్లా టైక్వాంటూ ప్రెసిడెంట్ ఈ శివశంకర్ రెడ్డి గారు సెక్రెటరీ నాయబ్ రసూల్ గారు కార్యదర్శి సలీం గారు అభినందించారు

# మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు అరెస్ట్

## 33 బైక్‌లు స్వాధీనం

## పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం




కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసి, వారి నుండి మొత్తం 33 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం తెలిపారు.

కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని పద్మనగర్‌లో టూ టౌన్ మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రెండు మోటార్ సైకిళ్ళపై ట్రిపుల్ రైడింగ్ లో వెళ్తున్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వీరు కరీంనగర్ కమిషనరేట్ మరియు సిరిసిల్ల జిల్లా పరిధిలో మొత్తం 12,27,000 రూపాయల విలువగల, 33 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు తేలింది. ఈ దొంగతనాలకు సంబంధించి మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో 22 కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల సంఖ్య మరియు స్వాధీనం చేసుకున్న బైక్‌ల వివరాలు:

కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్: 6 కేసులలో 11 బైక్‌లు స్వాధీనం.

కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్: 8 కేసులలో 9 బైక్‌లు స్వాధీనం.

కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్: 1 కేసులో 1 బైక్ స్వాధీనం.

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్: 2 కేసులలో 2 బైక్‌లు స్వాధీనం.

కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్: 3 కేసులలో 3 బైక్‌లు స్వాధీనం.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్: 2 కేసులలో 2 బైక్‌లు స్వాధీనం.

సరైన వివరాలు లేని, 5 బైక్‌లు స్వాధీనం.

పట్టుబడిన నిందితుల వివరాలు:

పంతుల నవీన్ మహబూబ్‌నగర్ జిల్లా, వెంకిచర్ల నివాసి.

పెంటి బాలు కరీంనగర్ జిల్లా, గన్నేరువరం, చొక్కారావుపల్లె నివాసి.

పెద్ది నాగరాజు సిరిసిల్ల జిల్లా, చందుర్తి, మల్యాల నివాసి.

చిందం సాయి ప్రసాద్ ముత్తారం మంథని మండలం, కేశినపల్లి గ్రామ నివాసి.

తోట మధు కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం, లింగంపల్లి గ్రామ నివాసి.

కుంబాల సురేష్ సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట నివాసి.

ఈ అరెస్టులతో మోటార్ సైకిల్ దొంగతనాలకు అడ్డుకట్ట పడిందని, ప్రజలు తమ వాహనాల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

ఈ నిందితులను పట్టుకుని, దొంగిలించబడిన 33 బైకులు స్వాధీనం చేయడంలో కృషి చేసిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి , టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటేశ్వర్ వన్ టౌన్, జాన్ రెడ్డి త్రీ టౌన్ మరియు ఇతర సిబ్బందిని పోలీసు కమిషనర్ రివార్డు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# స్వామివారి భూముల లీజ్ ద్వారా 3.14 ఆదాయం

బ్రహ్మంగారిమఠం మండలంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 486,487 సర్వే నెంబర్లలో గల 11 ఎకరాల 28 సెంట్లు భూమిని లీజుకు ఇచ్చేందుకు వేలంపాట మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ వేలం పాటలో తిప్పన మాధవ నాయుడు ఒక సంవత్సరానికి మూడు లక్షల 14 వేల రూపాయలు లీజు అమౌంట్ చెల్లించేలా వేలంపాట దక్కించుకున్నారు. సంవత్సరాల కొద్దీ నిరుపయోగంగా ఉన్నటువంటి భూమిని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ముందుచూపు ఆలోచనతో సాగు చేసుకునే విధంగా తయారుచేసి సంవత్సరానికి మూడు లక్షల 14 వేల రూపాయలు ఆదాయం వచ్చేలా కృషి చేయడం చాలా గొప్ప విషయం అని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠం దేవాలయం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మాట్లాడుతూ ఈ భూములే కాకుండా జిల్లాతో పాటు పక్క జిల్లాలలో కూడా వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి భూములు ఉన్నాయని వాటిని కూడా ఇలాగే సాగులోకి తీసుకొచ్చి వేలం పాటల ద్వారా మరింత ఆదాయాన్ని చేకూర్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు ఇదంతా కూడా స్థానిక ప్రజలు ఆయా ప్రాంతాలలో భూములున్న చోట ఆ ప్రాంత ప్రజలు రైతులు కూడా నాతో సహకరించి ఇలాగే స్వామివారికి మరింత ఆదాయం వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన అన్ని రకాల ప్రజలకు రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామాలకు చెందిన రైతులు ప్రజలతోపాటు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశంలో మీ 11 ఏళ్ల చీకటి పాలన ఎమర్జెన్సీ కన్నా దారుణంగా ఉంది

## ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల

ఏలూరు ఎమర్జెన్సీ మీద మోడీ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, దేశంలో గత 11 ఏళ్లుగా అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని, వ్యవస్థలను నిర్వీర్యం చేసి సహజ సంపదను దోచుకు తింటూ.కులమతాల మధ్య చిచ్చు పెట్టి పాలన సాగిస్తున్నారని ఏపీసిసి అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. మణిపూర్,గోద్రా అల్లర్లు మీ ఎమర్జెన్సీ పాలనకు నిదర్శనం కాదా.! ఆ ఎమర్జెన్సీ తో పోల్చితే ఈ ఎమర్జెన్సీ ఎక్కువ కదా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ను మోడీ నిర్వీర్యం చేస్తున్నాడు. ఎత్తు తగ్గించి అన్యాయం చేస్తుంటే పార్లమెంట్ లో నిలబడి ప్రశ్నించే ఒక్క మగాడు కూడా లీడర్ టు షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారుకాంగ్రెస్ పార్టీ ఒక మహా సముద్రం.. పిల్ల కాలువలు అన్ని సముద్రంలో కలవాల్సిందేనని వైసీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు వైఎస్ షర్మిలా రెడ్డి

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శుసుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్ర, కర్ణాటక రాష్ట్ర మంత్రి శివానంద్ ఎస్ పటేల్, తెలంగాణ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వామివారిని విడివిడిగాదర్శించుకున్నారు .దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రైలు దోపిడి కేసు దర్యాప్తు వేగవంతం

చిత్తూరు సమీపంలోని సిద్ధంపల్లి వద్ద గురువారం చామరాజ్ నగర్ ఎక్స్ప్రెస్ రైలు దోపిడీ ఘటనకు సంబంధించి పోలీసులు విచారణ వేగవంతం చేశారు. నార్త్ ఇండియా ముఠా సభ్యులు ఈ దాడికి పాల్పడినట్లు రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు. రెండు బోగీల్లో నలుగురి వద్ద నగలు చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఘటనను ఛేదించేందుకు రైల్వే పోలీసులు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. దోపిడి ఘటన జరిగిన వెంటనే పోలీసులు రైల్వే పోలీసులు 15 నుంచి 20 నిమిషాల్లో స్టేషన్ సమీపంలో అన్ని మార్గాలు జల్లెడ పట్టారు. విచారణలో పోలీసులు పురోగతి సాధించినట్లు సమాచారం.

# చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

## వనం మనం లో చెట్లు నాటిన ఆర్డీవో, అధికారులు

## మహా గురుకులంను సందర్శించిన ఆర్డిఓ ,పిడి

బ్రహ్మంగారిమఠం ప్రతి ఒక్కరూ తమ విధిగా భావించి చెట్లను నాటండి తద్వారా పర్యావరణాన్ని కాపాడాలంటూ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, పి డి ఆదిశేషరెడ్డిలు ప్రజలకు నాయకులకు ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చారు శుక్రవారం బ్రహ్మంగారిమఠం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులంలో వనం మనం చెట్లు నాటే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా మహా గురుకులం పాఠశాలలో రాజకీయ పార్టీల నాయకులతో ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు అనంతరం మహా గురుకులంలో జరుగుతున్న నూతన రోడ్లు మౌలిక వసతులను అధికారులు పరిశీలించి మిగిలి ఉన్న పనులు అన్నింటిని వేగవంతంగా పూర్తి చేయాలని వారి అధికారులకు ఆదేశించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం ప్రారంభించేటప్పటికీ ఏ పనులు కూడా పెండింగ్లో ఉండకూడదని అన్ని రకాల పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఈ పాఠశాల పట్ల మన శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారు ప్రత్యేక దృష్టి సారించి గమనిస్తున్నారని ఎప్పటికప్పుడు గురుకులం పాఠశాల పనుల గురించి అధికారులతో చర్చిస్తున్నారని ఈ సందర్భంగా ఆర్డీవో ఇతర అధికారులకు తెలిపారు అంతే కాకుండా స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా మా అధికారులతో సహకరించాలని అప్పుడే అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు మా వారు ప్రయత్నం చేస్తారన్నారు ప్రజలందరూ కూడా తమ కుటుంబం నుంచి ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను నాటే లాగా ప్రతిన పూనాలని తమ ఇంటి ముందు అయినా తమ పొలంలోనైనా ప్రతి ఒక్కరు ఒక్కొక్క చెట్టును నాటేందుకు కృషి చేయాలని ఆర్డీవో తో పాటు పిడి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ మధు ఏవో మల్లికార్జున ఉపాధి పథకం ఏపీఓ హరికృష్ణ విద్యుత్ శాఖ అధికారులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సాంబశివారెడ్డి మల్లేపల్లి సుధాకర్ పూజా శివయ్య కానాల మల్లికార్జునరెడ్డి ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి నాగయ్య ఇతర నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేస్తున్న కృషి ఎనలేనిది

## టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి..

బ్రహ్మం గారి మఠం మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడుతున్న ప్రజల ఆశాజ్యోతి,రైతుల ఆపద్బాంధవుడు,నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు ఎనలేని కృషి చేస్తున్నాడని బి.మఠం మండల యువ నాయకుడు కానాల మల్లికార్జున్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూమైదుకూరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధిని పుట్టా సుధాకర్ యాదవ్ పరుగులు పెట్టిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ టీడీపీ అభ్యర్థిగా గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగుపెట్టిన పుట్టా సుధాకర్ యాదవ్,నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నారన్నారు.

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గంలోనే మౌలిక సదుపాయాలు, వ్యవసాయం,విద్య,వైద్యం వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సాధించారన్నారు.నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం,తాగునీటి సరఫరా మెరుగుదలగు సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ వంటి పనులకు ప్రాధాన్యతనిస్తున్నారని ఆయన తెలియజేశారు.మైదుకూరు నియోజకవర్గంలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం కావడంతో,రైతుల సంక్షేమానికి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక కృషి చేస్తున్నారని మల్లికార్జున్ రెడ్డి తెలియజేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రైతులకు చేరవేయడం,ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం, సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడం వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తెలిపారు.రైతులకు ఆర్థికంగా అండగా నిలవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలని పుట్టా సుధాకర్ యాదవ్ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను కల్పించడం, అవసరమైన సిబ్బందిని నియమించడం వంటి పనులను పర్యవేక్షిస్తున్నారు.ఎమ్మెల్యేగా,పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నిరంతరం ప్రజల్లోనే ఉంటూ,వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గం చూపుతున్నారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధిని ప్రదర్శిస్తూ,మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి పుట్టా సుధాకర్ యాదవ్ కట్టుబడి ఉన్నారని,తనదైన శైలిలో ప్రజలకు సేవ చేస్తున్నారని,రానున్న రోజుల్లో మైదుకూరును మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయన కృషి కొనసాగుతుందన్నారు.

# ఏపీ పోలీసులకు , ప్రభుత్వానికి హైకోర్టులో షాక్ !

## వైఎస్ జగన్ పై చర్యలకు9 బ్రేక్

అమరావతి రెంటపాళ్ల పర్యటన కేసులో వైఎస్ జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే.. కారులో ఉన్నవాళ్లపై కేసు ఎలా పెడతారు? అంటూ పోలీసులను నిలదీసింది. కారు ప్రమాదం జరిగితే కారులో ఉన్నవాళ్లపై ఎలా కేసు పెడతారు?. ప్రమాదానికి ప్రయాణికులను ఎలా బాధ్యుల్ని చేస్తారు?. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ కుంభమేళాలో తొక్కిసలాట ఘటన జరిగింది కదా ? అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో వాదనలు వినిపించేందుకు ప్రభుత్వ లాయర్ మరింత గడువు కోరగా.. తదుపరి విచారణను మంగళవారానికి(జులై 1వ తేదీకి) వాయిదా వేసింది. అప్పటిదాకా నిందితులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

# పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో మరో దారుణం

## ఆర్జీకర్ ఆస్పత్రికలో జూనియర్ వైద్యురాలిపై సామూహిక అత్యాచారం



కోల్‌కతా జూన్ 27 : పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో మరో దారుణం చోటు చేసుకుంది. ఆర్జీకర్ ఆస్పత్రికలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన దారుణం మరువక ముందే మరో విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. ఈ ఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ నెల 25వ తేదీన ముగ్గురు వ్యక్తులు సెక్యూరిటీ రూంలో బాధితురాలిపై అత్యాచారానికి ఒడిగట్టారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా, మరొకరు పూర్వ విద్యార్థి అని పోలీసులు తెలిపారు. ఘటన జరిగిన మరుసటి రోజు దీనిపై కేసు నమోదు కాగా.. నిందితులను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు.పెళ్లికి నిరాకరించిందనే నిందితులు ఈ ఘూతుకానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాధితురాల వైద్యుల పర్యవేక్షణలో ఉంది. ఆమె నుంచి పోలీసులు వాంగ్మూలం తీసుకున్నారు. నిందితులలో ఒకరు మోనోజిత్ మిశ్రా (31) తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో రాజకీయంగా దుమారం రేగింది. మరో ఇద్దరు జైబ్ అహ్మద్ (19), ప్రమిత్ ముఖర్జీ (20) అని తెలుస్తోంది. నిందితులకు ప్రస్తుతం ఐదు రోజుల కస్టడీ విధించారు. ఈ ఘటనపై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మమతా బెనర్జీ పాలనలో ఆడవాళ్లకు భద్రత కరువైందని.. పశ్చిమ బెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని బిజెపి నేత అమిత్ మాలవీయా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బనకచర్లపై పిపిటి పేరుతో సిఎం రేవంత్ రెడ్డి కాలయాపన: హరీష్ రావు



హైదరాబాద్ జూన్ 27 బనకచర్లపై పిపిటి పేరుతో సిఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. డైవర్షన్ కోసమే ప్రజాప్రతినిధులకు సిఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2016 ఎజెండా మినిట్స్ పై రేవంత్ తో చర్చకు సిద్ధం అని అన్నారు. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని, బనకచర్ల పై జలశక్తి మీటింగ్ లో తెలంగాణ వాదన గట్టిగా విన్పించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. కేంద్రంలో తనకున్న పలుకుబడితో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ హయాంలో బనకచర్ల కార్పొరేషన్ లేదని, టెండర్లు పిలవలేదని విమర్శించారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని సూచించారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం అని హరీష్ రావు పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 27: తెలంగాణ సాంస్కృతిక సంపదలో విశిష్ట స్థానం ఉన్న బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇందులో వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పాల్గొని తలపై బోనాలను మోస్తూ అమ్మవారికి ప్రీతిపాత్రమైన సేవగా అర్పించారు.

ఈ కార్యక్రమంలో TRKS మహిళా విభాగ సభ్యులు, స్థానిక నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సంప్రదాయ వేషభూషణాలు ధరించి, నాదస్వర ధ్వనుల మధ్య అమ్మవారిని వేడుకుంటూ మహిళలు ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకలో MLC విజయశాంతి , TRKS నాయకులు తాడూరి శ్రీనివాస్ హాజరై, మహిళల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రశంసించారు.

భక్తి పరవశంలో మహిళలు తలపై బోనాలను మోస్తూ అమ్మవారిని తలుచుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. సంప్రదాయ మేళతాళాలు, పూజా కళలు ఈ వేడుకను మరింత వైభవంగా మార్చాయి. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక గర్వానికి బోనాలు ప్రతీక. ఈ ఉత్సవంలో మహిళల పాత్ర ఆదర్శప్రాయంగా ఉంది,అని అన్నారు.తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, "సంఘ భాగస్వామ్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు సమాజ వికాసానికి బలమైన పునాదులవంటివి,అని పేర్కొన్నారు. ఈ వేడుకలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. TRKS మహిళా విభాగం ఆధ్వర్యంలో బోనాల నిర్వహణ ప్రశంసనీయమైంది.

# 80 మంది దాతలు రక్తదానం




ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 27 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని జోగిపేట పట్టణంలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,రెండు శాఖల ఆధ్వర్యంలో, గురువారం దేశంలోని ఇండియా బ్యాంకు ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, జోగిపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ప్రారంభించినట్లు జోగిపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మేనేజర్, అచ్చం నాగరాజు, తెలిపారు, దేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, జోగిపేట పట్టణంలో 80 మంది రక్తదానం చేసిన వారికి, ధ్రువపత్రాలు అందజేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, రక్తం దానం చేశారని, మరో బ్యాంకు మేనేజర్ శ్యామ, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ఎమర్జెన్సీ సిబ్బందికే ఇబ్బందులు

### రెస్ట్ రూమ్ లేక తీవ్ర అవస్థలు
### ప్రతిరోజు 108 అంబులెన్స్ లోనే మకాం
### వాష్ రూమ్ ఏర్పాటు చేయాలని సిబ్బంది వేడుకలు




ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 27 ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా.ప్రజల కోసం 24 గంటలు సేవలందించే, 108 సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రమాదాలు జరిగినప్పుడే కాకుండా, అత్యవసర సమయాల్లో ప్రజలకు ప్రథమ చికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడుతున్న, 108 సిబ్బందికి అవస్థలు తప్పడం లేదు, వివరాల్లోకి వెళితే ఆందోల్, నియోజకవర్గం రేగోడు,మండల ప్రభుత్వ ఆసుపత్రికి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, మంత్రి దామోదర్ రాజనర్సింహా, చొరవతో, 108 అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది, 108, పైలెట్ దేవదాస్, మహేష్, ఈఎంటి సురేష్,అశోకులు, రేగోడు,108,అంబులెన్స్ లో విధులు నిర్వహిస్తున్నారు, గత కొన్ని నెలల నుండి రెస్ట్ రూమ్ లేక, 108, అంబులెన్స్ నే మకాంగా మార్చుకున్నామని, ప్రతిరోజు తీవ్ర ఇబ్బందుల నడుమ, సేవలు అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు, అంతేకాకుండా 108,అంబులెన్స్ లో ఉన్న మెడిసిన్స్ పెట్టుకోవడానికి, ఉండడానికి రూమ్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెల కొందని వాపోతున్నారు, తమ బాధను ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఆరోగ్య కేంద్రంలో రూమ్ ఉన్నప్పటికీ, కొంత మరమ్మతులు చేపడితే, అవసరానికి సులువుగా ఉంటుందని తెలిసిన, ఎవరూ పట్టించుకోకపోవడంతో, ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి ఉందని అన్నారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు, రాజకీయ నేతలు, వెంటనే స్పందించి, తమకు ఉండటానికి రూము ఏర్పాటు చేయాలని కోరుతున్నారు,

# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కల్వకుంట్ల కవితకు ఉందా ?

### కుంభకోణాల కుటుంబానికి అంతకన్నా ఏం తెలుస్తుంది?
### -టీడీపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 27 : భారత దేశంలో ఒక పరిపాలనా దక్షకుడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లేదని టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్ విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జల స్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని సంజయ్ కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతోపాటు అదేవిధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ది పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. "కదలని బొమ్మకు కళితలు చెప్పినా .. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రూఢీ అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని బక్కని ప్రశ్నించారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

# సెక్యూరిటీ కార్మికుడికి రావలసిన వేతనం ఇప్పించిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్పల్లి (ప్రజాబలం) జూన్ 27 :కిడ్జ్ ఫెసిలియస్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ" గాజులరామారం పరిధిలోని లో నదిష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ లో సెక్యూరిటీ సూపర్వైజర్ గా మానేయడం జరిగింది. నాదిష్ అనే కార్మికుడికి ఈ ఈ సంవత్సరం మార్చ్ నెల వేతనం 24,000 రావాల్సి ఉండగా అది ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా నదిష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అదిగి విసుగు చెందిన సెక్యూరిటీ కార్మికుడు నాదిష్ తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి సెక్యూరిటీ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి నాదిష్ కి రావలసిన వేతనం 24,000 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు నాదిష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.




వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, పట్టణ పరిధిలో అర్హులైన 76 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి %ల% షాది ముబారక్, 18 లక్షల 80 వేల విలువ గల 54 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు సంఘీభావం తెలుపుదాం.




వేములవాడ టౌన్,( ప్రజాబలం ), తేదీ 27-06-2025 శుక్రవారం రోజున ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ తేదీ 30-06-2025 సోమవారం రోజున ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగు టఫ్ ( టీ యు ఎఫ్ ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు 33 జిల్లాలలో గల ఉద్యమకారుల అధ్యక్షులు, కన్వీనర్లు, కోఆర్డినేటర్లు, మహిళా కళాకారులు, కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆయా జిల్లాలలోని, మండల కేంద్రాలలోని, గ్రామస్థాయిలోని ఉద్యమకారుల శాంతి యుత దీక్షల శిబిరాల వద్దకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలియజేస్తూ ఉద్యమ కళాకారులు అందరు సంఘీభావం ప్రకటించాలని కోరినైనది. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి అనుమానాలు, బుర్ర శంకరయ్య, వీర్నపల్లి మండల అధ్యక్షులు వేర్పేల ముత్యం గౌడ్, చందుర్తి మండల అధ్యక్షుడు దొంగరి లక్ష్మీరాజం, ఉపాధ్యక్షులు పుల్లం లచ్చయ్య, భూత అంజయ్య, చితుర నాగరాజు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశ్రీ పదవి విరమణ కార్యక్రమం.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), శుక్రవారం రోజున వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కామారపు జయ శ్రీ – కనకరాజు శుక్రవారం రోజున పదవి విరమణ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బూర సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూకలమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానంద మాట్లాడుతూ కామారపు జయ శ్రీ సుదీర్ఘకాలం 39 సంవత్సరాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పనిచేసి వేలాదిమంది విద్యార్థిని,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఘనత ఆమె సొంతమన్నారు. ఆమె చేతిలో విద్యాబుద్ధులు నేర్చిన విద్యార్థిని,విద్యార్థులు నేడు వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో, ప్రైవేట్ సంస్థలలో ఉన్నతమైన ఉద్యోగాలలో ఉన్నారని, దానికి కారణం కామారపు జయ శ్రీ విద్య పట్ల అంకితభావం, విద్యార్థులకు నేర్పిన క్రమశిక్షణ కారణమని ఆయన పేర్కొన్నారు. జయశ్రీ సంపూర్ణ ఆరోగ్యంతో, అష్టైశ్వర్యాలతో తన శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆ వేములవాడ రాజన్న స్వామిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. నూకలమర్రి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పుర ప్రముఖులు, మరియు బంధువులు కామారపు జయ శ్రీ – కనకరాజును పూలమాలలతో ఘనంగా సత్కరించి, శాల్వాలతో సన్మానించినారు. నూకల మరి ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు జయశ్రీ పదవి విరమణ సందర్భంగా భావోద్వేగానికి లోనైనారు.



## ఆషాడ మాసంలో రాజన్న ఆలయానికి తగ్గిన భక్తుల రద్దీ.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం, మరియు సోమవారం రోజులలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. కానీ ఆషాడ మాసం సందర్భంగా మొదటి శుక్రవారం రోజున రాజన్న ఆలయంలో సాధారణ సంఖ్యలో భక్తుల రద్దీ కనిపించింది. ఆలయంలో భక్తుల రద్దీ తక్కువగా ఉండడంతో స్వామివారి దర్శనం, కోడె మొక్కులు, నిమిషాల వ్యవధిలో భక్తులకు జరిగినాయి.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ ఘనంగా జన్మదిన వేడుకలు.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ), శుక్రవారం రోజున బిసి జాతీయ సంక్షేమ సంఘం చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం, నిరంతరం పోరాటం చేస్తున్న మన నాయకులు జిల్లా వ్యాప్తంగా బీసీలను ఐక్యం చేస్తూ ముందుకు వెళున్నారని కొనియాడారు. రానున్న రోజులలో బీసీలను మరింత చైతన్యం చేసి బీసీలకు రాజ్యాధికారం కొరకు పోరాడుతున్న కోరుట్ల రమేష్ మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరబండ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, ముఖ్య సలహాదారుడు తిప్పని నరసయ్య, కోశాధికారి తిప్పని శ్రీనివాస్, మల్యాల నరసయ్య, చిలుక శ్రీనివాస్, నగేష్, బోరకాయ ప్రసాద్, పొరుగంటి దేవయ్య, బత్తుల కమలాకర్, గంజిపల్లి మల్లేశం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం బోనాల జాతరలో చల్మెడ.





వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), వేములవాడ పట్టణంలో సెటిలర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బద్ది పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాల జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. ముందుగా చల్మెడకు కురుమ సంఘం నాయకులు ఘనంగా ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, సీనియర్ నాయకులు రామ తీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మ శెట్టి విజయ్, నాయకులు వాసాల శ్రీనివాస్, కమలాకర్ రెడ్డి, గోస్కుల రవి, గణేష్, కురుమ సంఘం అధ్యక్షులు గుంటి కనకయ్య, కురుమ సంఘం కులస్తులు సాయికుమార్, చీమల మల్లేశం, బీరయ్య, ఏనుగుల శ్రీనివాస్, కృష్ణ, భక్త తదితరులు పాల్గొన్నారు.

## నాది, నా భార్య ఫోన్ కుడా ట్యాప్ చేసారు ఎంపి కొండా

హైదరాబాద్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్కు వాంగ్మూలం ఇచ్చారు. గంటన్నరకు పైగా విశ్వేశ్వర్ రెడ్డి స్టేట్మెంట్ రికార్డు చేసింది సిట్. ఎంపి మాట్లాడుతూ మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో నా ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారు. ఈటల రాజేందర్కు డబ్బులు ఇచ్చినట్టు నిందలు మోపారు. నాతో పాటు నా భార్య సంగీత ఫోన్ సైతం ట్యాప్ చేశారు. ఫిర్యాదు చేస్తే తిరిగి నాపైనే నాన్బెయిలబుల్ కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.

# బిజెపి రూరల్ మండల కార్యాలయాన్ని సందర్శించిన డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు.







వేములవాడ టౌన్, ( ప్రజాబలం), శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలం నూతన కార్యాలయాన్ని సందర్శించిన వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు. ఈ సందర్భంగా రూరల్ పార్టీ పక్షాన ఆయనను ఘనంగా సన్మానించిన మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్.

అనంతరం హనుమాజీపేట గ్రామంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం జరిగి నష్టపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు. వేములవాడ రూరల్ మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ – మైసయ్య కు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురికాగా శుక్రవారం రోజున బాధిత కుటుంబ సభ్యులను డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు పరామర్శించారు. ముందుగా ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి రాజవ్వ కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆదేశాన్ని అందించి వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, ఆడెపు విజయ్, ఆది జలంధర్, లక్కం తిరుపతి, సాగర్ల నరేష్, ముష్కం సంజీవ్, సింగర్ వేణి హరీష్, గుమ్మడి శ్రీనివాస్, గోపు ప్రవీణ్, సుంకరి నరేందర్, తోట శేఖర్, మంద రాజేందర్, నందగిరి రాహుల్, వనపర్తి పరశురాములు, సామోజు గౌతం, రాచర్ల రాజు, చింతకుంట గౌతమ్, జంకె మధు, పెద్దపల్లి మనోజ్, మర్రిపల్లి సాగర్, సూర నరేష్, అవులూరు శేఖర్, బుర్ర వినోద్, గుండెల్లి వేణు, రాహుల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో ఓ వ్యాపార సంస్థ భారీగా కుచ్చుటోపి




విజయవాడలో ప్రజలకు ఓ వ్యాపార సంస్థ భారీగా కుచ్చుటోపి పెట్టింది.గుణదల ఎన్టీఆర్ కాలనీలో ఉంటున్న అద్విక ట్రేడింగ్ కంపెనీ ప్రజలకు అధిక వడ్డీలు ఇస్తామంటూ సుమారు 300 మందిని నుంచి భారీగా రూ. కోట్ల నగదును వసూలు చేశారు.కైకలూరుకు చెందిన ఓ వ్యక్తి టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ మేరకు విచారణ చేపట్టగా సంస్థ ఎండి వెంకట ఆదిత్యను మాచవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై రాహుల్ గాంధీ చర్యలు తీసుకోవాలి

## జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ డిమాండ్




పాట్నా జూన్ 27 బీహార్ ప్రజలను కించపరిచేలా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చర్యలు తీసుకోవాలని జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ డిమాండ్ చేశారు. ఆ తరువాతే బీహార్ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి రాహుల్ రావాలని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బీహార్ అడ్వైసర్లను, అధికారులను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీయించాడని, కూలీ పనులు చేయడం బీహార్ ప్రజల డిఎన్ఎలోనే ఉందని రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తు చేశారు. ఇవాళ రాహుల్ గాంధీ ఏం మొహం పెట్టుకొని బీహార్లోకి వస్తున్నారని ప్రశ్నించారు.. బీహార్ ప్రజలను కించపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డిపై ముందు చర్యలు తీసుకున్న తరువాతే రాహుల్ గాంధీ బీహార్లో ఎన్నికల ప్రచారానికి రావాలని ప్రశాంత్ కిశోర్ విమర్శలు గుప్పించారు.రాహుల్ ఢిల్లీలో ఉండి బీహార్ వాళ్ల జోకులు వేస్తున్నారని, బీహార్ కు వచ్చి ఉపన్యాసం ఇవ్వాలని ఎద్దేవా చేశారు. 1989లో అప్పటి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ బీహార్ కు రూ.50000 కోట్లు కేటాయించారని, నిధులు మాత్రం ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు. బీహార్ లో లోక్ సభ ఎన్నికలలో ప్రధాని మంత్రి మోడీ సక్సెస్ అయ్యారని తెలిపారు. బీహార్లో కుల ప్రాతిపదికన, మోడీ పేరుతో ప్రజలు ఓట్లు వేస్తారని పిఎం నరేంద్ర మోడీ అన్నారని, మోడీ కులానికి చెందిన ప్రజలు బీహార్లో ఎంత మంది ఉన్నారని ప్రశాంత్ కిశోర్ ప్రశ్నించారు. మోడీ కులానికి చెందిన వ్యక్తులు బీహార్లో లేనప్పుడు మోడీకి ఎలా ఓట్లు పడ్డాయని నిలదీశారు.

## ప్రజా పాలన,ఇందిరమ్మ రాజ్యం లో అర్హులైన ప్రతి ఒక్కరి కి న్యాయం మంత్రి అడ్లూరి లక్ష్మణ్

హైదరాబాద్: హెలెన్ కిల్లర్ 14 జయంతి సందర్భంగా మలక్ పేట లోని వికలాంగులు,వయోవృద్ధుల కార్యాలయం లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వికలాంగుల వయో వృద్ధుల,ట్రాన్స్ జెండాల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య తో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇక్కడే ఉన్న బధిర విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూవికలాంగులకు సంబంధించిన న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని మంత్రి లక్ష్మణ్ తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ళ,ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, గ్రామ పంచాయతీ ఎన్నికల లో వికలాంగులకు కొన్ని స్థానాలు కేటాయించడం ఒంటి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వికలాంగులకు హామీ ఇచ్చారు.15 రోజులలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని వారికి ఏ విధంగా న్యాయం చేయగలుగుతాము అన్న అంశాల పై చర్చిస్తామని మంత్రి లక్ష్మణ్ తెలిపారు.ప్రజాపాలన,ఇందిరమ్మ రాజ్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# రెడీ మిక్స్ లారీ ఢీకొని వ్యక్తి మృతి




ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన సూపర్ మిక్స్ కంపెనీకి చెందిన రిడిమిక్స్ లారీ బైకును ఢీకొట్టింది. ఘటనలో ఒకరు మృతి చెందారు. రోడ్డు పక్కనే పదుల సంఖ్యలో కాంక్రీట్ రెడిమిక్స్ కంపెనీలు ఉండటంతో నిత్యం కలెక్టరేట్ రోడ్డు రద్దీగా మారింది. ప్రమాద హెచ్చరికలు లేకపోవడంతో తరుచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు పలుమార్లు హెచ్చారించిన కాంక్రీట్ రిడిమిక్స్ కంపెనీ యాజమానులు తీర్చు మార్చుకోవడంలేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ప్రమాదాలకు కారణమైతున్న కాంక్రీట్ రిడిమిక్స్ కంపెనీలను మూసివేయాలని స్థానికుల డిమాండ్. మృతుడు యాచారం మండలం గునుగల్ గ్రామానికి చెందిన మహేందర్ (35) గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురికి తరలించారు. పోలీసులు ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మధ్యప్రదేశ్ సీఎం కారు బ్రేక్ డౌన్

భోపాల్ మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కాన్వాయ్ కు బ్రేక్ పడింది. రోడ్డు మధ్యలో 19 కార్లు ఆగిపోయాయి. పెట్రోల్ బంక్ సిబ్బంది నిర్వాకంతో బ్రేక్ డౌన్ అయినట్లు గుర్తించారు. బంక్ సిబ్బంది డీజిల్లో నీళ్లు కలిపిపోసారు. పెట్రోల్ బంక్లో కల్తీపై మధ్యప్రదేశ్ సీఎం ఆగ్రహం వ్యక్తం చేసారు. పోలీసులు పెట్రోల్ బంక్ను సీజ్ చేసారు.

## నట్టలనివారణ డి వార్మింగ్ మందు తాగించాలి



శిరివెళ్ల-మండల పరిధిలోని కాదర బాధర గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు ను శిరివెళ్ళ పశు వైద్య కారి డాక్టర్ కే .దస్తగిరి శుక్రవారం తాగించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వర్ష కాలం ముందు గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ మందు తప్ప నిసరిగా తాగించాలన్నారు.ఈ నట్టల నివారణ మందు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తెచ్చింద న్నారు.

ఈ కార్యక్రమంలో 18 మందికి సన్న ఇవాళ పెంపకం దారులకు చెందిన 1976 గొర్రెలు , 114 మేకలకు డి వార్మింగ్ మందులను తాగించామన్నారు.నట్టల మందు లను త్రాపించిన జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం జూన్ నెల 26 నుండి జూలై 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్, పశుసంవర్తక కె. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు

## స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించండి.

### స్మార్ట్ మీటర్లు బలవంతంగా బిగిస్తే అడ్డుకుంటాం:
### - సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ హెచ్చరిక




బ్రహ్మంగారిమఠం. రాష్ట్ర ప్రభుత్వంబలవంతంగా స్మార్ట్ మీటర్లను బిగిస్తే అడ్డుకుంటామని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బ్రహ్మంగారిమఠం మండలంలో శుక్రవారం పాతూరు, అంబేద్కర్ నగర్, రవీంద్ర నగర్ లోని ప్రతి ఇంటింటికి వెళ్లి స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా ప్రజలకి అవగాహన కల్పించి స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని హామీ ఇచ్చి నేడు అధికారం లోకి వచ్చాక అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని ఆయన అన్నారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోవింద్, సుబ్బయ్య, అజయ్, కార్యకర్తలు అరవింద్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారికి ఆషాడమాస సారె సమర్పణ



నరసరావుపేట పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ఆషాడమాస సారే సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 125 మంది మహిళలచే అత్యంత వైభవంగా అమ్మవారి నగరోత్సవం మరియు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడినవి. అమ్మవారికి 58 రకముల పూలు, గాజులు, చీరలు, జాకెట్ ముక్కలు, గోరింటాకు ప్యాకెట్స్, అనేక పిండి వంటలు అమ్మవారికి సారె గా సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కొత్త మాసు మెహర్ బాబు, కార్యదర్శి కొత్త మాసు వెంకటప్పయ్య, కోశాధికారి పొత్తూరి లక్ష్మీ వరప్రసాదరావు, మారుతీ కృష్ణ, రెడ్డి శ్రీనివాసరావు, కొత్త హనుమంతరావు, మురారి శెట్టి పద్మ, యక్కల సుజాత, కొత్తూరి లక్ష్మీ కుమారి, దేవస్థాన పాలకమండలి సభ్యులు, చలువాది బ్రహ్మయ్య, చేగు వెంకటేశ్వరరావు అనేకమంది మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించినారు. అందరికీ తీర్థప్రసాదాలు అందజేసినారు.

# మహా గురుకులాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

### సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాల
### కడప జిల్లా డీఈవో శంషుద్దీన్



బ్రహ్మంగారి మఠం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారి ఆదేశాల మేరకు కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ జిల్లా ఎస్ ఎస్ ఏ పి ఓ నిత్యానంద రాజులు బ్రహ్మంగారి మఠం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులమును శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా మహా గురుకులం కలియ తిరుగుతూ ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయి ఏఏ పనులు చేయాలి ఈనెల చివరి నాటికి అన్ని పనులు పూర్తి కావాలని సంబంధిత శాఖల అధికారులకు ఆయన తెలియజేశారు అంతేకాకుండా బోధన బోధనేతర తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు అలాగే కంప్యూటర్ ల్యాబ్ గ్రంథాలయం గదులను ల్యాబ్ ఎక్విప్మెంట్ గదులతో పాటు హాస్టల్ గదులను పరిశీలించారు పాఠశాల ప్రాంగణం అంతా తిరుగుతూ ఇంకా చేయవలసిన పనులపై సూచనలు ఇచ్చారు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు అనంతరం ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ ను సందర్శించి అక్కడ విద్యార్థులతో చర్చించి అక్కడ వస్తువులపై విద్యాభ్యాసం పై పాఠశాల ప్రిన్సిపాల్ ఇతర సిబ్బందితో చర్చించారు జూలై 2వ తేదీన పాత రెసిడెన్షియల్ స్కూల్ నుండి మహా గురుకులం పాఠశాలలోనికి విద్యార్థులు అందరినీ తరలించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని ఆయన పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఇతర సిబ్బందికి తెలియజేశారు అలాగే మహా గురుకులానికి బి కోడూరు మండలం సగిలేరు వద్ద ఉన్న ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ లో ఉన్న విద్యార్థులందరూ కూడా మహా గురుకులంలోకి రావాల్సి ఉంటుందని అందరినీ కలిపి మహా గురుకులంలో విద్యాబుద్ధులు అందజేస్తారని ఆయన తెలిపినట్లు తెలుస్తోంది ఆ తర్వాత మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినిలతో చర్చించారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోధించే పాఠాలు బాగా అర్థం అవుతున్నాయా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులతో చర్చించి పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఆయన పిలుపునిచ్చారు అటు తర్వాత కేజీబీవీ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు ఎటువంటి వస్తువులు ఉన్నాయో పాఠశాల గదులు ఎలా ఉన్నాయి అన్ని రకాల వస్తువులు అందుతున్నాయా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు కేజీబీవీ లో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపల్ కు తెలిపారు అనంతరం ఎమ్మార్సీ కార్యాలయాన్ని సందర్శించి ఎంఈఓ లు పుల్లయ్య వెంకటేశ్వర్లు అడిగి మండలంలో ఉన్న అన్ని పాఠశాలలకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సమయాలకు వెళుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో సమావేశమై ఏ విధమైన విద్యను అందించాలో విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించేలాగా తగు సూచనలు ఇవ్వాలని సూచించారు అనంతరం బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ గారితో సమావేశమై కలెక్టర్ గారి ఆదేశానుసారం ఇక్కడికి వచ్చామని జూలై 2వ తేదీన మహా గురుకులం పాఠశాలను ప్రారంభానికి బ్రహ్మంగారిమఠంలోని పాత గురుకుల పాఠశాల సగిలేరు వద్ద ఉన్న గురుకుల పాఠశాలలోని పిల్లలందరినీ మహా గురుకులంలోనికి తరలించనున్నట్లు ఆర్డీవో దృష్టికి తెచ్చారు అంతేకాకుండా కొత్తగా మరికొంతమంది విద్యార్థులను కొత్త కొత్త విద్యార్థులను చేర్చుకునేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామని ఆర్డీవో తో చర్చించారు అలాగే జులై రెండున ప్రారంభమయ్యే మహా గురుకులం పాఠశాలకు కావలసిన అన్ని వసతులను మిగిలి ఉన్న పనులను జూన్ 30వ తేదీ నాటికల్లా పూర్తి చేసేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించాలని ఆర్డిఓ దృష్టికి తెచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మల్లేపల్లి సుధాకర్ పూజా శివయ్య లతోపాటు పుల్లయ్య వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

# కమీషనర్ కు సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మికులు



పిడుగురాళ్ల, జులై 9వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పిడుగురాళ్ల పట్నంలోని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు కి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటిస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం నుంచి పోరాడు సాధించుకున్నా 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్లకు దోసి పెట్టే విధంగా నాలుగు వేతన కోడ్లు తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని ,సమ్మె కాలపు డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇటువంటి నిబంధన లేకుండా అందరు కార్మికులకు తల్లికి వందనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ల సాధన కోసం జులై 4వ తేదీ జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మరియు జులై 9 వ తేదీ దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత కార్మికుల అందరు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమ్మె నోటీస్ అందజేసిన వాళ్ళు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కోపూరు విజయ్, కాంద్రగుంట రాజు, గద్దె శ్రీను, రమేషు, వేముల శ్రీనివాస్ ,వెంకయ్య, నాగరాజు, తిరుపతిరావు, మధుబాబు, బత్తుల రామారావు, గుంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలను కాలరాస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీ సస్పెండ్ చేయాలి

### ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్


గోనెగండ్ల జూన్,27 మండలంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నీ విధులు నుంచి తొలగించాలి అని ఆర్ యూ ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ లు రాష్ట్ర కార్యదర్శులు రఘునాథ్, ఆఫ్రిది లు స్థానిక ఎమ్ ఈ ఓ -1 రామాంజనేయులు కి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి అడ్మిషన్స్ కోరుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించగా అందులో అధిక మార్కులు తో విద్యార్థులు పాస్ అవ్వగా వారికీ సీట్లు కేటాయించకుండా తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులుకీ సీట్లు ఇవ్వడం జరిగింది అని, దీన్నీ బట్టి తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల తల్లితండ్రులు నుంచి ముడుపులు తీసుకునట్లు అర్థమవుతుంది. అలాగే మిగతా తరగతులు విద్యార్థుల అడ్మిషన్స్ ను తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులుకు సీట్లు ఇస్తుంది.అలాగే ఆ స్కూల్ లో గత వారం క్రితం ఫుడ్ పాయిజన్ అయి 6 మంది విద్యార్థులు కీ అస్వస్థత గురయ్యారని, డాక్టర్స్ ని సంప్రదించి వారిని వివరాలు అడగాగా చెడిపోయినా కోడి గుడ్లు తినడం తో విద్యార్థుల అస్వస్థత గురయ్యారు అని తెలిపారు. ఈ విషయం పై ఉన్నత అధికారులు ద్రుష్టి సారించి విచారణ జరిపించి విద్యార్థులు కీ న్యాయం చేయాలి అని అన్నారు. అనంతరం ఎమ్ ఈ ఓ సానుకూలంగా స్పందించి డి ఈ ఓ కి తెలుపుతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నవాజ్,ఈరన్న తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు:జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 27 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ %ఱ% రెయిన్ కోట్స్ ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ..జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని,ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నిరంతరం ఎండనకా,వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఉలెన్ జాకెట్స్ %ఱ% రెయిన్ కోట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని,క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధనలు ఉల్లగింస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, హెూమ్ హోర్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మ అవార్డుల కోసం దరఖాస్తు


తెలంగాణ ప్రభుత్వం
జిల్లా యువజన మరియు క్రీడల శాఖ
రాజన్న సిరిసిల్ల జిల్లా
పత్రికా ప్రకటన తేది: 27-06-2025
పద్మ అవార్డ్స్ - 2026

| Login ID | Password |
| --- | --- |
| A2311299084 | Au683#157 |

https://awards.gov.in

జిల్లా యువజన మరియు క్రీడలశాఖ అధికారి
( ఎ.రాందాస్ )
ఫోన్ .నెం. 944023978
రాజన్న సిరిసిల్ల జిల్లా

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 27 (ప్రజాబలం ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నివాసులకు, యువతీ యువకులకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలియజేయునది ఏమనగా భారత ప్రభుత్వం 26 జనవరి 2026 గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని పద్మ అవార్డులకోసము వివిధ రంగాలలో నిష్ణాతులైన యువతీ యువకులకు నుండి దరఖాస్తులను కోరబడుచున్నవి. ఇట్టి అవార్డులకు కళలు, విద్య, సాహిత్యం, మెడిసిన్, క్రీడలు, సామజిక సేవ, సైన్స్ , సాంకేతిక రంగాలు, ప్రజా వ్యవహారాలు, పౌరసేవలు, వ్యాపార, పరిశ్రమలు మొదలైన విభాగాలలో అత్యున్నతమైన సేవలు అందించినవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కావున , దరఖాస్తు చేసుకోగోరు అర్హతగల అభ్యర్థులు వారికి సంబందించిన నామినేషన్ లను /సిఫారసులను తేది 31 జులై 2025 వరకు ఆన్ లైన్ రాష్ట్రీయ్ పురస్కార్ పోర్టల్ : https://awards.gov.in. ద్వార దరఖాస్తు చేసుకోగలరు. నామినేషన్ ప్రాసెస్ కు సంబందించిన అన్నివివరాలు పైన తెలిపిన పోర్టల్ లో పొందుపరచబడినవి. ఈ పద్మ అవార్డులు-2026 కోసం ఆన్‌లైన్ నామినేషన్లు/సిఫార్సులను రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో పంపడానికి క్రింది లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ రూపొందించబడ్డాయి: లాగిన్ ఐడి పాస్వర్డ్ A2311299084,Au683#157

కావున , దరఖాస్తు చేసుకోగోరు అభ్యర్తులు, తేది 31 జులై 2025 వరకు ఆన్ లైన్ రాష్ట్రీయ్ పురస్కార్ పోర్టల్ : https://awards.gov.in. ద్వార దరఖాస్తు చేసుకోగలరని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి వివరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ : శుభం బన్సల్



తిరుపతి, నేటి శుక్రవారం ఉదయం విజయవాడ లోని మురళి ఫార్చ్యూన్ హోటల్ నందు జరిగిన జీఎస్టీ టూరిజం కాంక్లేవ్ లో తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొని తిరుపతి జిల్లా పర్యాటక రంగం గురించి పి .పి. టి ద్వారా వివరిస్తూ .. గతేడాది తిరుపతి కి టూరిజంలో భాగంగా సుమారుగా 4 కోట్ల మంది విచ్చేయగా అందులో సుమారు 2.6 కోట్ల మంది తిరుమల దర్శనం చేసుకున్నారని తెలిపారు. సెంటిమెంట్ ఎనాలిసిస్ వ్యవస్థ ద్వారా పర్యాటకులు ఎక్కువగా సందర్శిస్తున్న ప్రదేశాలు, వారికి నచ్చిన విషయాలు, అలాగే అభివృద్ధి చేయాల్సిన అంశాలను గుర్తించామని అన్నారు. ఈ విశ్లేషణ ఆధారంగా పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతేకాకుండా పర్యాటక రంగంలో తిరుపతి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందంజలో ఉండని మరింత అభివృద్ధి చెందుటకు తగినన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పర్యాటకులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశం లోనే ముందంజలో నిలిపేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.



అదనంగా, చిప్టజీబిబంజాజా ఆధారిత సూచనలు, వర్చువల్ రియాలిటీ (విఆర్), ఆల్టర్నేట్ రియాలిటీ (ఎఆర్), ఎఐ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అనుభవాలను అందిస్తున్నామని మరియు ఇంటి వద్ద కూర్చొన్న వారు కూడా మన ప్రాంతీయ వారసత్వాన్ని ఈ విధంగా అనుభవించగలుగుతున్నారని తెలిపారు. పర్యాటకుల భద్రత కోసం అత్యవసర నూరా ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నామని అన్నారు. మన రాష్ట్రం భౌగోళికంగా గొప్ప సంపదను కలిగి ఉందని, ప్రాచీన దేవాలయాలు, కోటలు మరియు గౌ. ముఖ్యమంత్రి గారి మార్గదర్శనంలో ప్రారంభమైన కాలానుగుణ అభివృద్ధి కార్యక్రమాలు దీనికి నిలువెత్తు సాక్ష్యాలని, వీటిని నూతన సాంకేతికతతో సమర్పించేందుకు మేము సంకల్పబద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



రాయచోటి ,జూన్ 27: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ఎండగట్టాలని వైకాపా నాయకులు పిలుపునిచ్చారు శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో జిల్లా వైకాపా సమిక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు మోసాలకుగట్టి జవాబు. రీకాలింగ్ మ్యానిఫెస్టోతో ఇంటింటి చైతన్యం.ఇంటింటికీ వైఎస్ఆర్ సిపి పనిచెప్పే వేళ..రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ప్రతిధ్వనించాలి.

మ్యానిఫెస్టో లోని హామీలు..సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం.ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పేరిట విన్నూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్.జూన్ 25 నుంచి 5 వారాల పాటు కొనసాగనున్న రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ఇంటింటికెళ్లి చంద్రబాబు మోసాలను.. హామీలను అమలు చేయనందున జరిగిన నష్టాన్ని.. జగన్ హయాంలో ఏ విధంగా పథకాలు అందాయో పార్టీ శ్రేణులు వివరించాలి.

ప్రజల్లో చైతన్యం నింపి.. టిడిపి మోసాలపై స్పష్టత నివ్వాలివైఎస్ఆర్ సిపి చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేసి అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదాం. వైకాపా నాయకులు ఘనంగా చాటి చెప్పారు. రాయచోటి వేదికగా జిల్లా స్థాయి సమీక్షా సమావేశం.. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై ఘనంగా జరిగిన అన్నమయ్య జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్ సిపి జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధాల విభాగాల నాయకులకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం. చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ సిపి రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు మేడా రఘునాద రెడ్డి, వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ ఇంచార్జిలు చింతల రామచంద్రారెడ్డి (పీలేరు), ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి (తంబల్లపల్లె), నిస్సార్ అహమ్మద్ (మదనపల్లె), జెడ్ పి మాజీ చైర్మన్, ఇటీవల టి డి పి ని వీడి వైసిపిలో చేరిన సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నేతలు హాజరై ప్రసంగించారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో"పేరిట ఒక వినూత్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారని వైఎస్ఆర్ సిపి నేతలు పేర్కొన్నారు.శుక్రవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటి లోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై అన్నమయ్య జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వైఎస్ఆర్ సిపి రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాద రెడ్డి, వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ ఇంచార్జిలు చింతల రామచంద్రారెడ్డి (పీలేరు), ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి (తంబల్లపల్లె), నిస్సార్ అహమ్మద్ (మదనపల్లె), జెడ్ పి మాజీ చైర్మన్, ఇటీవల టి డి పి ని వీడి వైసిపిలో చేరిన సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నేతలు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి ఉత్సాహంతో ,క్రమశిక్షణతో నిర్వహించి అన్నమయ్య జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజల్లో చైతన్యం నింపి, టి డి పి మోసాలపై స్పష్టత నిస్తూ,జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలను వివరించాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమం జూన్ 25 నుంచి 5 వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు.టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో ఖీఖీ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ ఖీఖీ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని నేతలు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ హామీలో భాగంగా.. మహిళలకు నెలకు రూ.1,500, నిరుద్యోగ యువతకు రూ.3,000-6,000 భృతి, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.20,000 సాయం, గృహిణులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి వాగ్దానాలు అమలు కాలేదని, ఈ వైఫల్యం వల్ల ప్రతి కుటుంబం సగటున రూ.1-2 లక్షల నష్టపోయిన విషయాలను ప్రజలకు తెలియచెప్పాలన్నారు.

ఈ ప్రచారంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి, ప్రజలకు జరిగిన నష్టాన్ని వివరించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేతలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు

# క్రిష్ణదొడ్డిలో క్షయ (టిబి) వ్యాధి నియంత్రణ క్యాంపు



సి.బెళగల్ మండలం క్రిష్ణదొడ్డి గ్రామంలో సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మిథున్ కుమార్ రెడ్డి, సి.బెళగల్ డివిజన్ టిబి సూపర్వైజర్ నాగమహేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం క్షయ (టిబి) వ్యాధి నియంత్రణ కొరకు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. 60 సంవత్సరాలు వయసు పైబడిన వారికి బిపి, షుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలు ఉన్నవారికి 104 వాహనం దగ్గర గళ్ళ పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతినెల 1000 రూపాయల చొప్పున చెల్లిస్తుందని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధిని ఆరు నెలల్లోపు పూర్తిగా నయం చేయవచ్చని డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి, టీబి సూపర్వైజర్ నాగమహేంద్ర, ఎంఎల్హెచ్పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కి అన్ని విధాలుగా సహకరిస్తాం - ఎమ్మెల్యే కోట్ల



బేతంచర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పున: ప్రారంభానికి శుక్రవారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి,లు హాజరై సిమెంట్ లారీ లోడింగ్ ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు.నంద్యాల ఎంపీ మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడినప్పుడు నుండి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి,ఇంత పెద్ద ఫ్యాక్టరీ మూతపడడం చాలా బాధాకరమని ఆయన వెంటనే పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీకి అన్ని విధాలుగా సహకరించి మళ్లీ పున:ప్రారంభించిన ఎమ్మెల్యేకి మనమందరం సహకరించాలని ఆమె అన్నారు.అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,హాజరై ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో లక్షలలో ఫీజులు కట్టాలి అలాంటిది మీకు రెసిడెన్షియల్ స్కూల్లో ఎలాంటి ఫీజులు లేకుండా మీకు మంచి విద్యను అందించేందుకు ప్రభుత్వం ఇలాంటి స్కూల్స్ ను ఏర్పాటు చేసిందని అలాంటి స్కూల్లో మీరు బాగా చదువుకొని డాక్టర్స్ గా టీచర్స్ గా ఇంజనీర్లుగా అయ్యి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆశయాలని ఆశలను నెరవేర్చాలని వారన్నారు.అనంతరం విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఆర్డిఓ నరసింహులు,ఎంఈఓ సోమశేఖర్,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దేవేంద్ర కుమార్,సూపరింటెంట్ దస్తగిరి బాబు,నాయకులు ఎల్లనాగయ్య,బుగ్గన ప్రసన్నలక్ష్మి,పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,చిన్న రాముడు,సుభాన్,వాసు,కార్మికులు రామసుబ్బయ్య,మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com